సాక్షి
ఏలూరు
ఆదివారం । 12 । నవంబర్ । 2023



అంతర పంటగా మినుము

అంతర పంటల సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఆయిల్‌పామ్‌లో మినుము, పుచ్చ సాగుతో లాభాలు గడిస్తున్నారు.

2లో ▸



భారీగా మద్యం స్వాధీనం

రాష్ట్ర సరిహద్దు కృష్ణారావుపాలెం చెక్‌పోస్టు వద్ద అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని ఎస్‌ఈబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

2లో ▸

బాస్కెట్‌బాల్ పోటీలకు ఎంపిక

జాతీయ స్మాల్‌గేమ్స్ ఫెడరేషన్ బాస్కెట్ బాల్ పోటీలకు ఏలూరు జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. పీఎస్ ఎస్ వంశీ (కొవ్వలి), పి.నందిని (ఏలూరు) ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటారు.



2లో

న్యూస్‌రీల్

దీపావళి శుభాకాంక్షలు



ఆళ్ల నాని, ఏలూరు ఎమ్మెల్యే

ఏలూరు టౌన్: చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా చేసుకునే పండుగ దీపావళి తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని ఆకాంక్షించారు. దీపావళిని ప్రజలంతా ఆనందంగా జరుపుకోవాలన్నారు. బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలు, అధికార యంత్రాంగం, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణహితంగా..



ప్రసన్న వెంకటేష్, కలెక్టర్

ఏలూరు(మెట్రో): దీపావళిని జిల్లా ప్రజలు పర్యావరణ హితంగా, ఆనందంగా జరుపుకోవాలని కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఓటింగ్ యంత్రాల తనిఖీ పూర్తి

ఏలూరు(మెట్రో): జిల్లాలో మొదటి దశ ఓటింగ్ యంత్రాల తనిఖీ పూర్తి చేసినట్టు కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో అక్టోబర్ 16న మొదలైన తనిఖీల ప్రక్రియ శుక్రవారంతో ముగిసిందన్నారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీప్యాట్‌లను బెంగళూరుకు చెందిన భారత్ ఎలక్ట్రానిక్ ఇంజనీర్లు తనిఖీ చేశారన్నారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈనెల 10 వరకు మాక్‌పోల్ కూడా నిర్వహించామన్నారు. 5,545 బ్యాలెట్ యూనిట్లు తనిఖీ చేయగా 5,494, 4,421 కంట్రోల్ యూనిట్లను తనిఖీ చేయగా 4,406, 5,297 వీవీప్యాట్‌లు తనిఖీ చేయగా 5,254 పనిచేస్తున్నట్టు గుర్తించారన్నారు. తనిఖీల అనంతరం 51 బీయు, 15 సీయు, 43 వీవీప్యాట్లు పనిచేయని యంత్రాలను తిరిగి బెంగళూరుకు పంపిస్తామన్నారు. తనిఖీల ప్రక్రియకు డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు పర్యవేక్షకులుగా వ్యవహరించారన్నారు.

17న కులగణనపై సమావేశం

భీమవరం (ప్రకాశంచౌక్): రాజమహేంద్రవరంలో ఈనెల 17న కులగణనకు సంబంధించి ఉభయగోదావరి జిల్లాల ప్రాంతీయ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కె.మాధవీలత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఐదు జిల్లాలకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, సభ్యులు తదితరులు పాల్గొంటారన్నారు.

ఇదేంది 'రొయ్యో'

శీతాకాలం.. గడ్డుకాలం

- వ్యాధులు చుట్టుముడుతున్న వైనం
- వణికిస్తున్న వైట్‌గట్, వైట్‌స్పాట్
- రొయ్యల ఎదుగుదలలో మందగమనం
- జాగ్రత్తలు పాటించాలని అధికారుల సూచన
- ఉమ్మడి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో సాగు



రొయ్యల చెరువులో తిరుగుతున్న ఏరియేటర్లు



రొయ్యలను గ్రేడింగ్ చేస్తున్న దృశ్యం

కైకలూరు: శీతాకాలం రొయ్యల సాగు రైతుల పాలిట శాపంగా మారుతోంది. ఉష్ణోగ్రతల తగ్గుదల రొయ్యల పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వనామీ రొయ్యల సాగులో చలికాలం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మత్స్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇటీవల రాత్రి సమయంలో 18 డిగ్రీలకు ఉష్ణోగ్రత పడిపోవడం అధికారులు గుర్తించారు. ఇదిలా ఉంటే 2022 అక్టోబర్ 17 నుంచి రొయ్యల ధరలను పెంచడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆక్వా ప్రాసెసింగ్ సంస్థల నిర్వాహకులు, వ్యాపారుల మధ్య ఒప్పందం కుదిర్చి కనీస మద్దతు ధరను ప్రకటించింది. పండుగల పేరు చెప్పి ధరలు తగ్గాయని వ్యాపారుల చెబితే నమ్మి తక్కువకు విక్రయించవద్దని మత్స్యశాఖాధికారులు సూచిస్తున్నారు.

ఏటా రూ.38 వేల కోట్ల ఆదాయం : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1.50 లక్షల ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. ఏటా రూ.38 వేల కోట్ల ఆదాయం రొయ్యల సాగు ద్వారా వస్తుంది. ప్రధానంగా వనామీ సాగును రైతులు చేస్తున్నారు. పూర్వం చేపల సాగు అధికంగా ఉండగా తర్వాత కాలంలో రొయ్యల సాగు విస్తీర్ణం పెరిగింది. ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (అప్సడా) ద్వారా ప్రభుత్వం రొయ్యల ధరల నియంత్రణకు కమిటీని ఏర్పాటుచేసింది. ఆక్వా జోన్ల పరిధిలోని చెరువులకు సబ్సిడీ విద్యుత్‌ను అందిస్తూ సాగును ప్రోత్సహిస్తోంది.

ఆక్సిజన్ సమస్య : శీతాకాలంలో రొయ్యల సాగు విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సమయంలో రొయ్యల్లో బ్యాక్టీరియా లోడ్ పెరగడంతో పాటు తెల్లమచ్చల వ్యాధి, వైట్‌గట్, విబ్రియోసిస్, రన్నింగ్ మొర్టాలిటీ సిండ్రోమ్(ఆర్ఎంఎస్), డబ్ల్యూఎస్ఎస్‌వీ, పాకుడు వ్యాధి, మొప్ప వ్యాధులు వచ్చే అవకాశాలు అధిక శాతం ఉన్నాయి. ఇప్పటికే వైట్ గట్, వైట్ స్పాట్ వ్యాధులు విజృంభిస్తున్నాయి. రొయ్యలకు 32 డిగ్రీల సెంటీగ్రేడ్ వాతావరణం అనుకూలంగా ఉంటుంది. శీతకాలంలో రాత్రి సమయం ఎక్కువగా ఉండటంతో ఆక్సిజన్ సమస్య తలెత్తుతోంది. ప్రధానంగా రొయ్యల చెరువుల్లో వైట్ గట్ వ్యాపిస్తోంది. రొయ్యలు విరోచనాలతో కూడిన తెల్లటి రెట్లను విడుస్తున్నాయి.

జాగ్రత్తలు తప్పనిసరి

- పగటిపూట ఏరియేటర్లు ఎక్కువగా తిప్పాలి.
- విటమిన్ 'సీ', ఫీడ్ ప్రొబయోటిక్స్‌ను అందుబాటులో ఉంచుకోవాలి.
- రొయ్యల చెరువులో 29 నుంచి 39 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండాలి.
- 18 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉంటే మేతలను నిలుపుదల చేయాలి.
- బోర్ వాటర్‌ను ఉపయోగించడం ఉత్తమం.
- ఎక్కువ లోతులో నీటిని చెరువుల్లో నింపాలి. దీని వల్ల త్వరగా నీటి ఉష్ణోగ్రత తగ్గదు.
- ప్రధానంగా సీడ్ (రొయ్య పిల్ల) కొనుగోలు సమయంలో నాణ్యమైన పిల్లలను ఎంపిక చేసుకోవాలి.
- శక్తిహీనంగా మరణించడానికి సిద్ధంగా ఉన్న రొయ్యలు, నీటిలో తేలుతున్న ఆహార విసర్జాలను గమనించాలి.
- రొయ్యల్లో రంగు, మొప్పలు, అన్నవాహిక, నల్లటి, తెల్లటి చుక్కలు, రొయ్య కవచం వదులు వంటి మార్పులను జాగ్రత్తగా పరిశీలించాలి.
- చెరువు రొయ్యల్లో తేడాలను గమనిస్తే ల్యాబ్‌లో పరీక్షలు చేసి వ్యాధిని నిర్ధారించుకోవాలి.

ప్రత్యేక అధికారిని నియమించాలి



రొయ్యల మేతల్లో నాణ్యత ప్రమాణాలను కంపెనీలు పాటించడం లేదు. కొందరు సొంత పరిజ్ఞానంతో మేతలు విక్రయిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక ఐఏఎస్ అధికారిని నియమించాలి. మేతల కంపెనీల యజమానులు లాభాలు ఆర్జిస్తున్నారు. క్షేత్రస్థాయిలో రొయ్యల రైతులు నష్టాల పాలవుతున్నారు. నియంత్రణ చట్టాలను మరింత కఠినంగా అమలు చేయాలి.

– దండు రంగరాజు, రొయ్యల రైతు, కైకలూరు

ఏరియేటర్లు ఎక్కువగా తిప్పాలి



శీతాకాలంలో పగటి సమయం కంటే రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. రొయ్యలు 18 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉంటే ఆహారం తీసుకోవు. దీని వల్ల స్లో గ్రోత్ ఏర్పడుతోంది. రొయ్యలు వ్యాధుల బారినపడతాయి. మేతలు తీసుకోవు. మత్స్యశాఖ లాబోరేటరీల్లో తక్కువ ధరలకు పరీక్షలు చేస్తున్నారు. పీసీఆర్ వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. రొయ్యల రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

– బి.రాజ్‌కుమార్, ప్రభుత్వ ఆక్వా ల్యాబ్ ఏడీ, కైకలూరు

'బాణసంచా' నిబంధనలు పాటించాలి

జిల్లా అదనపు ఎస్పీ భాస్కరరావు



ఏలూరు ఇండోర్ స్టేడియంలో బాణసంచా దుకాణాలను పరిశీలిస్తున్న ఏఎస్పీ భాస్కరరావు

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లా ప్రజలంతా దీపావళిని సంతోషంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆకాంక్షించారు. శనివారం ఉదయం ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బాణసంచా దుకాణాలను ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు. దుకాణదారులు, ప్రభుత్వ లైసెన్సులు కలిగి ఉన్నారా.. లేదా అనేది ఆరా తీశారు. నిబంధనలు పాటించకుంటే విక్రయాలను నిలుపుదల చేస్తామని హెచ్చరించారు. అలాగే రాత్రి ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ ఎంజేవీ భాస్కరరావు బాణసంచా దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణదారులు లైసెన్సులను పరిశీలించారు. దుకాణాల వద్ద అగ్నిమాపక నిబంధనలు పాటిస్తున్నారా లేదా ఆరా తీశారు. ఏలూరు త్రీటౌన్ సీఐ కోమాకుల శివాజీ, సిబ్బంది ఉన్నారు. శనివారం ఇండోర్ స్టేడియంలో బాణసంచా దుకాణాల నిర్వహణకు సంబంధించి లైసెన్సులను ఏలూరు ఆర్‌డీఓ ఖాజావలీ, తహసీల్దార్ బి.సోమశేఖర్, ఏలూరు త్రీటౌన్ సీఐ కె.శివాజీ క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిబంధనలు పాటించేలా వారికి ఆదేశాలు జారీ చేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి

ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్‌కుమార్



సీసీ కెమెరాల పుటేజీని పరిశీలిస్తున్న డీఐజీ

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికతో పనిచేయాలని ఏలూరు రేంజ్ డీఐజీ జీవీజీ అశోక్‌కుమార్ అన్నారు. ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. నగరంలోని ముఖ్య కూడళ్లలోని సీసీ కెమెరాల పుటేజ్‌లను పరిశీలించారు. నగర మ్యాప్‌ను చూపిస్తూ వీటి పనితీరును ట్రాఫిక్ సీఐ కేవీఎస్‌వీ ప్రసాద్ డీఐజీకి వివరించారు. అనంతరం డీఐజీ మాట్లాడుతూ ఏలూరులో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మరిన్ని కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటుచేసి వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు.

టూటౌన్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

ఏలూరు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను డీఐజీ అశోక్‌కుమార్ తనిఖీ చేశారు. కేసుల నమోదు, నిందితుల అరెస్టులు, చార్జిషీట్లు వంటి వాటిపై ఆరా తీశారు. కీలక కేసులను గుర్తించి సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్షలు పడేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, స్టేషన్ కేసు డైరీ, విలేజ్ రోస్టర్, క్రైమ్ రికార్డ్స్, సీజ్‌చేసిన వాహనాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో పనిచేస్తున్నామన్నారు. మద్యం, గంజాయి అక్రమ రవాణా, పేకాట, క్రికెట్ బెట్టింగులు వంటి అసాంఘిక చర్యలపై నిఘా మరింత పెంచాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, జూదంపై ఉక్కుపాదం మోపాలన్నారు. రౌడీషీటర్లపై నిత్యం నిఘా ఉంచాలని, నేరాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు. జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి, టూటౌన్ సీఐ పి.చంద్రశేఖర్, ఎస్సై సాధిక్, శుభశేఖర్ ఆయన వెంట ఉన్నారు.

మౌలానా అబుల్ కలాం చిరస్మరణీయులు



ఆజాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): దేశంలో విద్యారంగం అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి అన్నారు. శనివారం భీమవరం కలెక్టరేట్‌లో దేశ తొలి విద్యా శాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో కృష్ణవేణి మాట్లాడుతూ మౌలానా అజాద్ సేవలు నిరుపమానమని, స్వాతంత్ర్య సంగ్రామంలో విశేషంగా కృషి చేశారన్నారు. విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తుందన్నారు. డీఎంహెచ్‌ఓ డి.మహేశ్వరరావు, మైనార్టీ సంక్షేమ శాఖ ఏఓ ఎం.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ శేషుమూర్తి పాల్గొన్నారు.

సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో..

గ్రూప్–1, 2 ఉద్యోగ పరీక్షలపై
ఉచిత అవగాహన సదస్సు

- నవంబర్ 25వ తేదీన ఏలూరులో సదస్సు
- గెస్ట్ స్పీకర్‌గా సివిల్స్ విజేత బాలాలత
- లక్ష్యం: గ్రామీణ, పట్టణ విద్యార్థులకు గ్రూప్–1,2 పరీక్షలపై అవగాహన కల్పించడం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): రాష్ట్రంలో గ్రూప్–1,2 ఉద్యోగాల భర్తీకి త్వరలోనే ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో.. గ్రామీణ, పట్టణ విద్యార్థులను గ్రూప్1,2 స్థాయి ఉద్యోగులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో.. సాక్షిఎడ్యుకేషన్.కామ్ (www.sakshieducation.com) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత అవగాహన సదస్సులను నిర్వహించనుంది. కొన్ని సంవత్సరాలుగా వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు సాక్షిఎడ్యుకేషన్.కామ్ తోడుగా ఉంటున్న విషయం మీ అందరికి తెల్సిందే.

గెస్ట్ స్పీకర్‌గా బాలాలత

ఎంతో మందిని పోటీ పరీక్షల్లో విజేతలుగా తీర్చిదిద్దుతున్న సివిల్స్ టాపర్ బాలాలత గ్రూప్1, గ్రూప్ 2 ఉద్యోగ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సుకు గెస్ట్ స్పీకర్‌గా హాజరుకానున్నారు. ఆమె గ్రూప్–1,2 పరీక్షలపై అవగాహన కల్పించడంతోపాటు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయనున్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు 89776 25795 ఫోన్ నంబర్‌కు తమ పేరు, ఫోన్ నంబర్, జిల్లా వివరాలను వాట్సప్‌లో పంపగలరు.

ముఖ్య సమాచారం

అవగాహన సదస్సు తేదీ:
నవంబర్ 25, 2023(శనివారం)

వేదిక
టీటీడీ కల్యాణ మండపం, ఆర్‌టీసీ బస్టాండ్ దగ్గర, ఏలూరు.


సమయం
ఉదయం 09:30 నుంచి 12:30 వరకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్ : 89776 25795

చంద్రమోహన్‌కు 'పశ్చిమ'తో అనుబంధం



భీమవరంలో మావుళ్లమ్మ ఉత్సవాల్లో సత్కారం అందుకుంటున్న చంద్రమోహన్ (ఫైల్)



చిన్నోడు పెద్దోడు షూటింగ్‌లో దర్శకుడు రేలంగి, రాజేంద్రప్రసాద్‌తో చంద్రమోహన్ (ఫైల్)

భీమవరం(ప్రకాశంచౌక్)/పాలకొలుఅర్బన్/ పాలకొల్లు సెంట్రల్: సినీ నటుడు చంద్రమోహన్‌కు పశ్చిమగోదావరి జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉంది. పలు సినిమాల షూటింగ్‌లతో పాటు సత్కార కార్యక్రమాలకు ఆయన ఇక్కడకు వచ్చారు. భీమవరంలో మావుళ్లమ్మవారి 44వ వార్షిక మహోత్సవాల్లో చంద్రమోహన్‌ను సువర్ణ హస్త కంకణంతో ఉత్సవ నిర్వాహకులు, నీరుల్లి కూరగాయల పండ్ల వర్తక సంఘం, అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

క్షీరపురిలో సత్కారం : పాలకొల్లులో 2002లో లలిత కళాంజలి వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత దర్శకుడు కోడి రామకృష్ణ ఆధ్వర్యంలో చంద్రమోహన్ ఘన సన్మానం అందుకున్నారు. సినీ నటులు రాశి, ధర్మవరపు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. అలాగే ఆర్ట్ డైరెక్టర్ అద్దాల చంటి నిర్మించిన అనగనగా ఒక ఊరిలో చిత్ర షూటింగ్ యలమంచిలి మండలంలోని గోదావరి పరీవాహక ప్రాంతాల్లో జరగ్గా చంద్రమోహన్ పాల్గొన్నారు. అల్లరి నరేష్ హీరోగా నటించిన యముడుకి మొగుడు, సుందరానికి తొందరెక్కువ తదితర చిత్రనిర్మాణ సమయంలో చంద్రమోహన్ పాలకొల్లు విచ్చేశారు. 1987లో దర్శకుడు రేలంగి నరసింహారావు దర్శకత్వంలో రాజేంద్రప్రసాద్, చంద్రమోహన్ నటించిన చిన్నోడు పెద్దోడు సినిమా షూటింగ్ పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో జరిగింది. ఆ సమయంలో కొన్నిరోజులపాటు చంద్రమోహన్ ఇక్కడ బస చేశారు.

ఘన నివాళి : చంద్రమోహన్ మృతికి నటీనట సంక్షేమ సమాఖ్య, పాలకొల్లు కళాపరిషత్ తదితర కళా సంస్థల సభ్యులు గజల్ శ్రీనివాస్, కేవీ వర్మ, తాళాబత్తుల వెంకటేశ్వరారవు, గుడాల హరిబాబు, మానాపురం సత్యనారాయణ సంతాపం తెలిపారు.

టిడ్కో లబ్ధిదారులను మోసం చేసింది చంద్రబాబే

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల గోపి ధ్వజం



టిడ్కో లబ్ధిదారులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు సమీపంలోని పెంకుళ్లపాడులో నిర్మించిన టిడ్కో గృహాల లబ్ధిదారులను మోసం చేసిన ఘనత మాజీ సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుకి దక్కుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన టిడ్కో గృహ లబ్ధిదారులను కలిసి స్థానిక ఎమ్మెల్యే నిమ్మల చేసిన మోసాలను వివరించారు. టిడ్కో గృహాలను చంద్రబాబు, నిమ్మల బ్యాంకులకు తాకట్టు పెట్టి ప్రస్తుత ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. లబ్ధిదారుల నుంచి వారి వాటా కింద డబ్బులు కట్టించుకుని వాటిని బ్యాంకులకు జమ చేయకుండా, గృహాలు నిర్మించిన ఎల్అండ్‌టీ సంస్థకి చెల్లించకుండా దోచుకున్నారని ధ్వజమెత్తారు. గృహాలు పూర్తికాకుండానే, పూర్తయిన గృహాలకు మౌలిక వసతులు కల్పించకుండానే కేవలం ఓట్ల కోసం 2019 ఎన్నికల ముందు గృహ ప్రవేశాలు చేయించి మోసం చేసింది వాస్తవం కాదా అని నిలదీశారు. లబ్ధిదారులు చెల్లించిన వాటా సొమ్ములను కూడా దోచుకున్నారన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే న్యాయం

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం రూ.1తో ప్లాట్‌లను రిజిస్ట్రేషన్ చేశారని, అలాగే రూ.500 లబ్ధిదారులకు పూర్తి గా ఉచితంగా ప్లాట్‌ను అందజేశారన్నారు. రూ.50 వేలు చెల్లించిన వారికి రూ.25 వేలు, రూ.లక్ష చెల్లించిన వారికి రూ.50 వేలు సబ్సిడీ ఇచ్చారన్నారు. ఇప్పటికే 1,786 మంది లబ్ధిదారులకు ప్లాట్‌లు అప్పగించారని వివరించారు. వాస్తవాలు తెలుసుకోకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారని గుడాల గోపి హెచ్చరించారు. ఆయన వెంట దెందులూరు పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, వార్డు ఇన్‌చార్జ్‌లు, ఆలయాల చైర్మన్‌లు ఉన్నారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

ఏలూరు జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08812-253723 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఉంగుటూరు	రూ. 755/-
కైకలూరు	రూ. 830/-
దెందులూరు	రూ. 860/-
ఏలూరు	రూ. 905/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
పోలవరం	రూ. 655/-
నూజివీడు	రూ. 815/-
చింతలపూడి	రూ. 860/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

12-11-2023

క్లుప్తంగా

రంగులు వేస్తూ జారి పడి పెయింటర్ మృతి


బందెల జయరాజు (ఫైల్)

వీరవాసరం: రంగులు వేస్తూ ప్రమాదవశాత్తు పైనుంచి జారి పడి ఓ పెయింటర్ మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. సత్యవరం గ్రామానికి చెందిన బందెల జయరాజు (35) పెయింటర్. రాయకుదురు చిన్నపేటలో చర్చి వద్ద పనులకు శనివారం వెళ్లాడు. ఎత్తులో నిలబడి రంగులు వేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడటంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే భీమవరంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటన స్థలాన్ని ఎస్సై పి.రమేష్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై రమేష్ వివరించారు.

హత్య కేసులో నిందితుడి అరెస్ట్

పోలవరం రూరల్: పోలవరంలోని బాపూజీ కాలనీలో మహిళ హత్య కేసులో నిందితుడిని శనివారం అరెస్టు చేసినట్లు సీఐ కె.విజయబాబు చెప్పారు. వివరాలిలా ఉన్నాయి. కొండరెడ్డి అయిన సంకురు బుజ్జమ్మ, పైడిపాక గ్రామానికి చెందిన షేక్ సుభాన్ సహజీవనం చేస్తున్నారు. ఇటీవల బుజ్జమ్మ సుభాన్‌ను దగ్గరకు రానీయకపోవడంతో అమెపై అనుమానం, ద్వేషం పెంచుకున్న సుభాన్ శుక్రవారం ఉదయం బుజ్జమ్మ ఇంటికి వెళ్లి ఆమెతో గొడవ పడ్డాడు. ఈ నేపథ్యంలో వెంట తెచ్చుకున్న చాకుతో విచక్షణా రహితంగా బుజ్జమ్మపై దాడి చేయడంతో బుజ్జమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇన్‌చార్జి డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్, సిబ్బందితో నిర్వహించిన దర్యాప్తులో సుభాన్‌ను నిందితుడిగా ప్రాథమికంగా నిర్ధారణ అయిందన్నారు. సుభాన్‌ను శనివారం అరెస్టు చేసి జంగారెడ్డిగూడెం కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ చెప్పారు.

ఆయిల్‌పామ్‌లో అంతర పంటగా మినుము

- ఎకరానికి తొమ్మిది బస్తాల వరకూ దిగుబడి
- అంతర పంటల సాగుపై రైతుల్లో ఆసక్తి

పాడి - పంట


మెట్ట ఉప్పరగూడెంలో ఆయిల్ పామ్‌లో అంతర పంటగా వేసిన మినుము

తాడేపల్లిగూడెం రూరల్ : అంతర పంటల సాగుపై రైతులు మక్కువ చూపుతున్నారు. దీర్ఘ కాలిక పంటల్లో స్వల్ప కాలిక రకాలైన మినుము, పుచ్చ, కూరగాయలు సాగు చేస్తూ అదనపు ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం సైతం ప్రోత్సాహం ఇవ్వడంతో రైతులు మరింతగా ముందుకొస్తున్నారు. దీనిలో భాగంగా మండలంలోని మెట్ట ఉప్పరగూడెం, కృష్ణాపురం, కడియద్ద గ్రామాల్లో ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా మినుము, పుచ్చ సాగు చేస్తున్నారు. ఇటీవల కాలంలో వీరంపాలెం, పట్టింపాలెం, కొమ్ముగూడెం, నీలాద్రిపురం, కృష్ణాపురం, పుల్లాయగూడెం, ఎల్.అగ్రహారం, అప్పారావుపేట, మాధవరం, వెంకట్రామన్నగూడెం, జగ్గన్నపేట, కడియద్ద తదితర గ్రామాల్లో ఆరుతడి పంటగా మినుము సాగు చేస్తున్నారు. ఈ రెండు విధానాల ద్వారా ఆయిల్ పామ్ పంటతో పాటు అదనంగా మినుము, పుచ్చ వంటి పంటల ద్వారా అదనపు ఆదాయం లభిస్తోంది. ప్రధానంగా ఈ మండలంలో బోర్లపై సాగు అధికం కావడంతో ఖరీఫ్ సీజన్ పూర్తి కాగానే మినుము పంటను చేపట్టారు. ఇప్పటికే నెల రోజుల సమయం కావడంతో పంట ఏపుగా ఎదిగింది. నవంబరు నెలాఖరు నాటికి పంట చేతికి వస్తుంది.

ముందస్తు సాగుతో అదనపు ఆదాయం

వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు ముందస్తు సాగు చేపట్టడంతో ఏడాదికి మూడు పంటలు పండించే అవకాశం కలుగుతోంది. ప్రధానంగా కౌలు రైతులకు మూడో పంట కొంత ఆదాయాన్ని అందిస్తోంది. ప్రస్తుతం మూడో పంటగా మినుము సాగు చేయడంలో ఈ పంట సొమ్ములు రైతుకు మిగిలే అవకాశం ఉంది. మినుము విత్తనం, ఎరువులు, పురుగుమందులకు ఎకరానికి దాదాపు రూ.10 వేలు అవుతుంది. ఎకరానికి ఏడు నుంచి తొమ్మిది బస్తాల దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఈ సీజన్‌లో వాతావరణం అనుకూలించడంతో పంట కూడా బాగుండడంతో దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని రైతులు భావిస్తున్నారు.

క్వింటాలుకు రూ.7,100 మద్దతు ధర

రాష్ట్ర ప్రభుత్వం మినుముకు క్వింటాలుకు రూ.7,100 మద్దతు ధర ప్రకటించింది. గత ఏడాది రూ.6,400 ధర పలికింది. గత ఏడాదితో పోల్చుకుంటే మరో రూ.700 అదనంగా మద్దతు ధర లభిస్తోంది. పెట్టుబడి ఖర్చులు, ఇతరత్ర ఖర్చులు రూ.20 వేలు పోను ఎకరానికి దాదాపు రూ.40 వేల వరకు ఆదాయం రావచ్చు.

మూడో పంట లాభదాయకం



రైతులు ముందుస్తు సాగు చేపట్టడం ద్వారా మూడో పంటకు అనుకూలంగా ఉంటుంది. ఖరీఫ్, రబీ సీజన్‌లో వరి ధాన్యం విక్రయించగా వచ్చిన సొమ్ములతో పంట పెట్టుబడి, అప్పులు తీరగా, మూడో పంట ఆదాయం కౌలు రైతులకు మేలు చేస్తుంది. ఇది ముందస్తు సాగు ద్వారానే సాధ్యం. ప్రతి రైతు ఖరీఫ్ సీజన్‌ను ముందుగా ప్రారంభించడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల నుంచి గట్టెక్కడంతో పాటు మూడో పంటకు అనువుగా ఉంటుంది.

– ఆర్ఎస్.ప్రసాద్, ఏఓ, తాడేపల్లిగూడెం

భారీగా మద్యం స్వాధీనం


వివరాలను వెల్లడిస్తున్న ఎస్ఈబీ ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు

నూజివీడు: ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దు చాట్రాయి మండలం కృష్ణారావుపాలెం చెక్‌పోస్టు వద్ద తెలంగాణ రాష్ట్రం నుంచి జిల్లాలోకి అక్రమంగా రవాణా చేస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు శనివారం చెప్పారు. తమకు అందిన సమాచారం మేరకు ఎస్ఈబీ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ ధనరాజ్, నూజివీడు ఇన్‌స్పెక్టర్ టీ గోపాలకృష్ణ, ఎస్ఐ అల్లూరయ్య, హెడ్ కానిస్టేబుల్ కేవీవీ సత్యన్నారాయణలు సిబ్బందితో కలిసి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నూజివీడుకు చెందిన పామర్తి గోపాలకృష్ణ అక్రమంగా తరలిస్తున్న 100 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విచారణలో యానాంకు చెందిన 97 ఫుల్ బాటిల్స్, 706 క్వార్టర్ బాటిల్స్ మొత్తం 803 బాటిల్స్ వివరాలను తెలపగా వాటిని కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యం అక్రమ రవాణా చేస్తున్న అతనిపై నూజివీడు సెబ్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బాస్కెట్‌బాల్ జాతీయ పోటీలకు ఇద్దరి ఎంపిక

ఏలూరు రూరల్: త్వరలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగే జాతీయ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాస్కెట్‌బాల్ పోటీలకు ఏలూరు జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి గవ్వ శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వీరిలో కొవ్వలి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి పీఎస్ఎస్ వంశీ, ఏలూరు కస్తూరిభా బాలికల పాఠశాల విద్యార్థిని పి.నందిని ఉన్నారన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి 11 వరకు అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరిగిన అండర్-14 ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు తరపున ఆడిన వీరిద్దరూ ప్రతిభ చాటి రాష్ట్ర జట్టుకు ఎంపిక అయ్యారని పేర్కొన్నారు. జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి డీబీ రాజేంద్రప్రసాద్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.కృష్ణారెడ్డి, కోశాధికారి కె.మురళీకృష్ణ వీరిని అభినందించారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి), ఏలూరు జిల్లా-534426, ఫోన్: 08829 - 271427
Website: www.dwarakatirumala.org, e-mail: endow-eodtiru-ap

ఇ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలము ప్రకటన

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము, ద్వారకాతిరుమల, ఏలూరు జిల్లా, లీజెస్ విభాగము-శ్రీ స్వామి వారికి చెందిన ఈ దిగువ పట్టికలో తెల్పిన వ.నెం.1 నుండి వ.నెం.6 వరకు గల ఐటమ్స్ కు ది:23-11-2023 న శ్రీ స్వామివారి పాదుకా మండపము వద్ద ఉ.గం.11.00ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్/సీల్డ్ టెండర్/బహిరంగ వేలము మరియు వ.నెం.7 నకు ది.22-11-2023 న బహిరంగవేలము ఏలూరు సదరు దేవాలయముల వద్ద నిర్వహించబడునని తెలియజేయడమైనది.

వ.నెం.	లైసెన్సు వివరములు	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు	బహిరంగ వేలము తేది
1	తూర్పు వైపు షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.13, 14 ల నందు ఫ్యాన్సీ మరియు జనరల్స్ భక్తులకు విక్రయించుకొను హక్కు	అప్పగించిన తేది నుండి 2 సం.లు	రూ.3,00,000/- షాపు ఒక్కింటికి	23-11-2023
2	శ్రీ స్వామి వారి వాహన పూజ ప్రదేశం వద్ద గల షాపు నందు కొబ్బరి కాయలు, వాహన పూజా సామాగ్రి భక్తులకు విక్రయించుకొను హక్కు	అప్పగించిన తేది నుండి 2 సం.లు	రూ.2,00,000/-	23-11-2023
3	శ్రీ స్వామి వారికి చెందిన టి.టి.డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.3 & షాపు నెం.6, షాపు నెం.13, షాపు నెం.14, షాపు నెం.15 ఆళ్వార్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి షాపు నెం.1, షాపు నెం.4, షాపు నెం.6 పద్మరాజా భవనం నందలి షాపు నెం.1 మరియు శ్రీ స్వామి వారి దత్తత దేవాలయమైన భీమడోలు నందు ద్వారకా తిరుమల వైపు షాపు నెం.6 సదరు షాపుల నందు వ్యాపారములు చేసుకొను లైసెన్సు హక్కు	అప్పగించిన తేది నుండి 3 సం.లు	రూ.25,000/- షాపు ఒక్కింటికి	23-11-2023
4	శ్రీ స్వామి వారి కొండ దిగువ సమాచార కేంద్రం వద్ద ఖాళీ ప్రదేశము నందు తాత్కాలిక షాపు ఏర్పాటు చేసుకొని కొబ్బరి కాయలు, పూజా ద్రవ్యములు భక్తులకు విక్రయించుకొను లైసెన్సు హక్కునకు	అప్పగించిన తేది నుండి 2 సం.లు	రూ.50,000/-	23-11-2023
5	శ్రీ స్వామి వారి ప్రధాన దేవాలయము సెంట్రల్ స్టోర్స్, అన్నదానం మరియు ప్రసాదముల తయారీ విభాగము నందు గల ఖాళీ ప్లాస్టిక్ మరియు గోనె సంచులు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కునకు	అప్పగించిన తేది నుండి 1 సం. కాలమునకు	రూ.10,000/-	23-11-2023
6	శ్రీ స్వామి వారికి భక్తులు సమర్పించిన మిశ్రమ బియ్యం, పటిక బెల్లం కేజీ ఒక్కింటికి సొమ్ము చెల్లించి తీసుకొనుపోవు హక్కునకు	అప్పగించిన తేది నుండి 1 సం. కాలమునకు	రూ.10,000/-	23-11-2023
7	శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానమునకు దత్తత దేవాలయమైన ఏలూరు నందు తూర్పు వీధిలో వేంచేసియున్న శ్రీ సంతాన వేణు గోపాల స్వామి వారి ఆలయం వద్ద గల షాపు నెం.1 నందు వ్యాపారం చేసుకొను హక్కునకు	అప్పగించిన తేది నుండి 2 సం.ల కాలమునకు	రూ.25,000/-	22-11-2023

1. పాటదారులు ఆధార్ కార్డు సమర్పించి మాత్రమే బహిరంగ వేలములో పాల్గొనవలెను. 2. వ.నెం. 1 నుండి వ.నెం. 4 వరకు లైసెన్సులకు టెండర్ షెడ్యూల్ జారీ చేయు ప్రారంభ మరియు ముగింపు ది:15-11-2023 నుండి ది:22-11-2023 వరకు. 3. వ.నెం. 1 నుండి వ.నెం. 4 వరకు లైసెన్సులకు టెండర్ షెడ్యూల్ బాక్స్ నందు వేయు తేది:23-11-2023 ఉ.గం. 10.00 నుండి గం.11.00 వరకు. 4. వ.నెం. 1 నుండి వ.నెం. 2 వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ నందు పాల్గొను వారు ది:15-11-2023 నుండి www.apeprocurement.gov.in లాగ్ ఇన్ అవ్వవచ్చును. గమనిక: ఇతర వివరముల కొరకు ఈ కార్యాలయము పనిచేయు వేళలలో లీజెస్ విభాగము వారిని సంప్రదించగలరు. ఫోన్: 08829-271427, 8143682822, 9491100058.

శ్రీ స్వామి వారి సేవలో
సం/- వి. త్రినాథరావు, కార్యనిర్వహణాధికారి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक Union Bank of India | Andhra | Corporation

ప్రాంతీయ కార్యాలయం, భీమవరం, ప.గో.జిల్లా

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూల్ 8 (6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, భీమవరం (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.29.11.2023 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

భీమవరం UBI బ్రాంచ్ (49620) ఫోన్: 08816-223584, 229203

1) ఋణగ్రహీత : శ్రీమతి ద్వారంపూడి రాధ భర్త : శ్రీనివాస రెడ్డి, డి.నెం.17/3/25, 3వ అంతస్థు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ విగ్రహం దగ్గర, భీమవరం-534201. హామీదారులు : శ్రీ ద్వారంపూడి శ్రీనివాస రెడ్డి, తండ్రి : నాగిరెడ్డి, డి.నెం.17/3/25, 3వ అంతస్థు, గన్నాబత్తుల వారి వీధి, పోలీస్ విగ్రహం దగ్గర, భీమవరం-534201.
బకాయి మొత్తం : రూ.38,40,562.30 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు: పశ్చిమగోదావరి జిల్లా, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, అత్తిలి మండలం, కంచుమర్రు గ్రామం, ఆర్ఎస్ నెం.173/24లో ఉన్న మొత్తం 720 చ।।గ।।లలో 702 చ।।గ।।లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి ద్వారంపూడి రాధ, భర్త : శ్రీనివాస రెడ్డి గారి పేరున గలదు హద్దులు : తూర్పు : కలిదిండి జగన్నాథరాజు మరియు రామ కృష్ణ రాజు సోదరులకు చెందిన ఆస్తి, పడమర: వీలనాల వీరిరెడ్డి & కొత్తపల్లి వర్రాల రాజు గార్ల ఆస్తి. ఉత్తరం : రోడ్, దక్షిణం : పెన్మెత్స ఇంద్రనీలమ్మ & పెన్మెత్స రామ్‌భద్ర రాజు గార్ల ఆస్తి.
రిజర్వు ధర : రూ.35,79,000/- ధరావత్తు : రూ.3,57,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.36,000/-

2) ఋణగ్రహీత : శ్రీ రెడ్డెం సుబ్రమణ్యం, తండ్రి : రామమూర్తి, డి.నెం.19-1-119/1, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర, చినమామిడిపల్లి, నరసాపురం-534275, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : శ్రీమతి కటకంశెట్టి ఛాయ దేవి, డి.నెం.8-3-2, నరసింహ మూర్తి వీధి, వార్డు నెం.12, నర్సాపురం - 534275, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.29,82,174/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిగోదావరి జిల్లా, నరసాపురం టౌన్, మొగల్తూరు రోడ్, కుమ్మరిపేట, ఆకుల నరసింహమూర్తి వీధి, డి.నెం. 8-3-1 వద్ద ఉన్న 96.2 చ।।గ।।లు (9.80 చ।।గ।।లు + 86.30 చ।।గ।।ల) రెసిడెన్షియల్ ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ కటకంశెట్టి ఛాయ దేవి గారి పేరున ఉన్నది.
9.8 చ।।గ।।ల విస్తీర్ణం నకు హద్దులు : తూర్పు : 2వ ఐటమ్ యొక్క స్థలం అ।। 6-'08", పడమర : మంతెన పద్మరాజు గారి స్థలం అ।। 6-'08" ఉత్తరం : మంతెన వీర లక్ష్మి మరియు ఇతరులకు ఇంటి స్థలం అ।। 50-'00" దక్షిణం : హక్కుదారుని యొక్క గోడ (కె.ఛాయదేవి) అ।। 49'-'02".
86.36 చ।।గ।।ల విస్తీర్ణం నకు హద్దులు : తూర్పు : మున్సిపల్ రోడ్ అ।। 14'04", పడమర : నాయుడు వీరభద్రం గారి స్థలం మరియు పైన 1కి యొక్క స్థలం అ।। 50-'00" ఉత్తరం : మంతెన వీర లక్ష్మి మరియు ఇతరుల యొక్క ఇంటి స్థలం అ।। 50-'00", దక్షిణం : హక్కుదారుని యొక్క గోడ (కె.ఛాయదేవి) అ।। 49'-'02".
రిజర్వు ధర : రూ.34,60,000/- ధరావత్తు : రూ.3,46,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.35,000/-

3) ఋణగ్రహీత : శ్రీ పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, తండ్రి : పి.వెంకట రెడ్డి, డి.నెం.45-44-6, ఫ్లాటు నెం.502, 80 అ.లు రోడ్డు, మహారాణి పార్లర్ దగ్గర, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. హామీదారు : శ్రీమతి పడాల సరళ, భర్త : పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి, డి.నెం.45-44-6, ఫ్లాటు నెం.502, 80 అ.లు రోడ్డు, మహారాణి పార్లర్ దగ్గర, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016.
బకాయి మొత్తం : రూ.52,75,513.21 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : జివిఎంసి విశాఖపట్నం పరిధిలోని, అక్కయ్యపాలెం, మహారాణి పార్లర్ దగ్గర, పట్టా నెం. 3, 4, సర్వే నెం.53, 53/1 భాగములలోని ప్లాటు నెం.లు 13 భాగం, 13ఎ, 13బి, 13సి, డి.నెం.45-45-5 గా గల 800 చ.గ.లు రెసిడెన్షియల్ స్థలము మొత్తం విస్తీర్ణంలో గల యస్‌యస్ఆర్ గ్రాండ్ రెసిడెన్సి నందు 35 చ.గ.లు అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా స్థలముతో నాల్గవ అంతస్థులోని ఫ్లాటు నెం.502 యావదాస్తి సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడి శ్రీమతి పడాల సరళ, భర్త : పడాల వీర వెంకట సత్యనారాయణ రెడ్డి గారి పేరున కలదు. స్థలమునకు హద్దులు : ఉత్తరం : మంగమ్మ గారికి చెందిన ఇల్లు & ఇతరులు, దక్షిణం : 80 అ.లు రోడ్డు, తూర్పు : పి.శ్రీరాములు గారి ఇల్లు, పడమర : గెడ్డ. ఫ్లాటునకు హద్దులు : ఉత్తరం : కారిడార్, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఫ్లాటు నెం.503.
రిజర్వు ధర : రూ.39,84,000/- ధరావత్తు : రూ.3,98,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.40,000/-

బుధవారం మార్కెట్ బ్రాంచ్, భీమవరం ఫోన్: 08816-234189

4) ఋణగ్రహీత : శ్రీ బెల్లంకొండ కిరణ్ కిషోర్, తండ్రి. షణ్ముఖి, ఎస్‌విఆర్ నెక్స్ట్ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.103, ఇండస్ట్రియల్ ఎస్టేట్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. హామీదారు : శ్రీ నిమ్మల శ్రీ రాధాకృష్ణ, తండ్రి. మాణిక్యాల రావు, ఫ్లాట్ నెం.305, బ్లాక్ నెం.2, కశ్యప రెసిడెన్సీ, జిఆర్‌కె వెనుక, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.27,98,860.33 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర-534201, పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, గునుపూడి, డి.నెం.9-1-2 వద్ద గల ఆర్.ఎస్.నెం.203/2, 203/5, 203/6 మరియుఎ 204/2 లోని మొత్తం విస్తీర్ణం ఎకరా 1.66 సంట్లులోని 40 చ।।గ।।లు విస్తీర్ణంతో గల అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని ఉమ్మడి వాటాతో ఉన్న కశ్యప రెసిడెన్సీ అను పేరుతో గల మల్టీ స్టోరీడ్ అపార్ట్‌మెంట్ నందు బ్లాక్ నెం.బి లోని 1080 చ।।అ।।లుతో గల మూడవ అంతస్తులోని నివాసయోగ్యమైన 2 బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.305 తో కలదు మరియు 2 వీలర్ పార్కింగ్‌తో ఉన్న శ్రీ నిమ్మల శ్రీ రాధాకృష్ణ, తండ్రి. మాణిక్యాల రావు గారి పేరున ఉన్న ఆస్తి. స్థలం యొక్క హద్దులు (అపార్ట్‌మెంట్) : ఉత్తరం : పారుగువారి భూమి మరియు రోడ్డు, దక్షిణం : రామరాజు & ఇతరులు యొక్క భూమి, తూర్పు : శ్రీ వెంకటేశ్వర్లు నగర్ లే-అవుట్, పడమర : సూర్య రావు మరియు ఇతరులు యొక్క భూమి. ఫ్లాట్ నెం.305 యొక్క హద్దులు : ఉత్తరం : ఫ్లాట్ నెం.306, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్.
రిజర్వు ధర : రూ.28,69,000/- ధరావత్తు : రూ.2,86,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.29,000/-

5) ఋణగ్రహీత : శ్రీ మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, భర్త: మంతెన రవివర్మ, డి.నెం.6-93/2, మునుసూబు గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, ప।।గో।।జిల్లా, ఆం.ప్ర. హామీదారుడు : శ్రీ మంతెన రవివర్మ, తండ్రి: మంతెన రాజాంరాజు, డి.నెం.6-93/2, మునుసూబు గారి వీధి, పాలకోడేరు మండలం, పెన్నాడ అగ్రహారం, పెన్నాడ, ప।।గో।।జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం : రూ.20,31,570.00/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., ప।।గో।।జిల్లా, ద్వారకాతిరుమల మండలం, కొమ్మర సొత్ గ్రామం వద్ద ప్లాట్ నెం.39 క్రింద ఆర్.ఎస్.నెం.4/2ఎ1, 4/2ఎ2, 4/2ఎ3, 4/2ఎ4, 4/2ఎ5, 4/2ఎ6, 4/2ఎ7, 4/2ఎ8, 4/2ఎ9, 4/2ఎ10, 4/2ఎ11, 4/2ఎ12, 4/2ఎ13, 4/2ఎ14, 4/2ఎ15, 4/2ఎ16, 4/2బి, 4/2సి1, 4/2సి2, 4/2సి3, 4/2సి4, 4/2సి5, 4/2సి6, టి.ఎల్.పి.నెం.126/2013/ఆర్‌లో 220లో చ।।గ।।ల ఆస్తి శ్రీ మంతెన లక్ష్మి వెంకట నాగదేవి, తండ్రి: సత్యనారాయణ రాజు పెనుమట్ల గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం : ప్లాటు నెం.40, దక్షిణం : ప్లాటు నెం.38, తూర్పు : 33 అ.లు వెడల్పు రోడ్డు, పడమర : ప్లాటు నెం.22.
రిజర్వు ధర : రూ.8,41,000/- ధరావత్తు : రూ.84,100/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,000/-

6) ఋణగ్రహీత : శ్రీ తమ్మిరెడ్డి సందీప్, తండ్రి : ఉదయ భాస్కర్ రావు, డి.నెం.1-98, పల్లవానిపాలెం గ్రామం, ఉల్లంపర్రు శివారు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. హామీదారు : శ్రీ బొర్రా ముత్యాల దుర్గా వెంకట నరేష్, తండ్రి : సుబ్బా రావు, డి.నెం.3-8, రామాలయం దగ్గర, యండగండి గ్రామం, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.
బకాయి మొత్తం : రూ.21,97,828.52/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంప్ర, తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, కానవరం రెవెన్యూ గ్రామం, పల్లకడియం గ్రామం, ఆర్ఎస్ నెం.688లో ప్లాటు నెం.214 & 215 నందు 388.66 చ।।గ।।లు స్థలం యావత్తు ఆస్తి శ్రీ తమ్మిరెడ్డి సందీప్, తండ్రి : ఉదయ భాస్కర్ రావు గారి పేరున ఉన్నది.
ప్లాటు నెం.214 నందు 194.33 చ।।గ।।లు హద్దులు: తూర్పు: ప్లాటు నెం. 215, దక్షిణం : ప్లాటు నెం.198, పడమర : ప్లాటు నెం.213, ఉత్తరం : 33 అడుగుల వెడల్పు గల రోడ్.
ప్లాటు నెం.215 నందు 194.33 చ।।గ।।లు హద్దులు: తూర్పు: ప్లాటు నెం. 216, దక్షిణం: ప్లాటు నెం.197, పడమర : ప్లాటు నెం.214, ఉత్తరం : 33 అడుగుల వెడల్పు గల రోడ్.
రిజర్వు ధర : రూ.10,40,000/- ధరావత్తు : రూ.1,04,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,000/-

తణుకు బ్రాంచ్ ఫోన్ నెం.08819-228699, 223299

7) ఋణగ్రహీత పేరు : 1) మెస్సర్స్ ఎస్‌కె ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : మండవరపు విశ్వప్రసాద్, తండ్రి : రామకృష్ణారావు, డి.నెం.3-191, ప్రైమరీ స్కూల్ రోడ్డు, పాలంగి-534216, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 2) శ్రీమతి మాదరపు హేమ సత్య నాగ కుమారి, భర్త : రామకృష్ణమూర్తి, డి.నెం.3-321/327, యూపి హైస్కూల్ ప్రక్కన, ఉండ్రాజవరం-534216, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
బకాయి మొత్తం : రూ.46,48,033/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆంధ్రప్రదేశ్, పశ్చిమగోదావరి జిల్లా, తణుకు ఎస్ఆర్‌ఓ, తణుకు సబ్-డివిజన్, ఉండ్రాజవరం మండలం, పాలంగి గ్రామ పంచాయితీ, ఆర్ఎస్ నెం.లు 15/2బి మరియు 152ఎలో పాలంగి గ్రామ ఇండ్ల సమీప డోర్ నెం.1-61/1లో, ప్లాటు నెం.43 నందు మొత్తం ఎ.01.10 సెంట్ల భూమిలో 200.44 చ।।గ।।ల స్థలం అందు డోర్ నెం.3-321/37తో ఉన్న ఆర్‌సిసి భవనము యావత్తు ఆస్తి శ్రీమతి మండారపు హేమ సత్య నాగ కుమారి మరియు శ్రీ మండారపు విశ్వ ప్రసాద్ గార్ల పేరున ఉన్నది.
హద్దులు : తూర్పు : ప్లాటు నెం.44 యొక్క స్థలం -58', పడమర : ప్లాటు నెం.42 యొక్క స్థలం -54'9", ఉత్తరం : 18' వెడల్పు గల రోడ్ - 32', దక్షిణం : ప్లాటు నెం.లు 25 మరియు 26 యొక్క స్థలాలు - 32'.
రిజర్వు ధర : రూ.46,53,000/- ధరావత్తు : రూ.4,65,300/- బిడ్ పెంపుదల : రూ.47,000/-

పాలకొల్లు బ్రాంచ్ ఫోన్: 08814-224482

8) ఋణగ్రహీతల పేర్లు & చిరునామా : శ్రీమతి బెల్లంకొండ శ్వేత, భర్త : కిరణ్ కిషోర్, ఫ్లాట్ నెం.3, క్రింది అంతస్థు, ఎస్‌విఆర్ నెస్ట్ అపార్ట్‌మెంట్, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534202, హామీదారులు : శ్రీ బెల్లంకొండ కిరణ్ కిషోర్, తండ్రి : షణ్ముఖి, ఫ్లాట్ నెం.3, క్రింది అంతస్థు, ఎస్‌విఆర్ నెస్ట్ అపార్ట్‌మెంట్, ఇండస్ట్రియల్ ఏరియా దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.
బకాయి మొత్తం : రూ.38,92,951.86 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : భీమవరం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆంధ్రాబ్యాంక్) దగ్గర నందు ఆర్.ఎస్.నెం.242/1 లోని మొత్తము 416.73 చ।।గ।।లు విస్తీర్ణంలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న 27.00 చ।।గ।।లు విస్తీర్ణంలోని 999.00 చ।।అ।।లు విస్తీర్ణం నందు ప్లింత్ ఏరియా యొక్క ఫ్లాట్ నెం3 యొక్క క్రింది అంతస్తు అపార్ట్‌మెంట్ నందు "ఎస్.వి.ఆర్ నెస్ట్" నివాస ఫ్లాట్ యొక్క ఆస్తి శ్రీ బెల్లంకొండ కిరణ్ కిషోర్ పేరున ఉన్నది. ఆస్తినకు హద్దులు : ఉత్తరం : ఉమ్మడి దారి, మెట్లు మరియు ఓపెన్ టు స్కై, తూర్పు : రోడ్డు, దక్షిణం : రోడ్డు, పడమర : పేరెడ్డి వెంకట నర్సమ్మ యొక్క స్థలం. మొత్తం స్థలంనకు హద్దులు : ఉత్తరం : రోడ్డు, తూర్పు : రోడ్డు, దక్షిణం : రోడ్డు, పడమర: పేరెడ్డి వెంకట నర్సమ్మ యొక్క స్థలం.
రిజర్వు ధర : రూ.23,08,000/- ధరావత్తు : రూ.2,30,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.24,000/-

9) ఋణగ్రహీత : శ్రీ చిన్నిమిల్లి వెంకట సుబ్బయ్య, తండ్రి : సి.హెచ్.కృష్ణమూర్తి, ఇంటి నెం.7-40, బాలాజీరావు పేట, ఆంజనేయస్వామి గుడి దగ్గర, ఉండి, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534199. హామీదారులు : 1) శ్రీ కొండ్రోతు భాను భాస్కర రావు, తండ్రి : అప్పలస్వామి, 3-26/1, కొండ్రుతు పేట, రామాలయం దగ్గర, ఉండి మండలం, ఉండి, పశ్చిమ గోదావరి జిల్లా-534199, 2) శ్రీమతి చినమిల్లి భాగ్య లక్ష్మి, భర్త : వెంకట సుబ్బయ్య, ఇంటి నెం.7-40, బాలాజీ రావు పేట, ఆంజనేయస్వామి గుడి దగ్గర, ఉండి, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా - 534199.
బకాయి మొత్తం : రూ.71,29,660.91 + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, ఉండి గ్రామ పంచాయితీ & గ్రామము, డి.నెం.5-127, 5-149 సమీపంలో, ఆర్.యస్.నెం.699/3ఎ1 లో 96 చ.గ.లు విస్తీర్ణం గల ఓపెన్ ప్లాటు ఆస్తి శ్రీ కొండ్రోతు భాస్కర రావు, తండ్రి : అప్పలస్వామి గారి పేరున గల ఆస్తి హద్దులు : ఉత్తరం : ఉండి ప్రధాన కాలువ కు చేరి యున్న రోడ్డు, తూర్పు : ఎ.పద్మ గారి ఆస్తి. దక్షిణం : తోలేటి సుదర్శన రావు గారి ఆస్తి, పడమర : అమ్మకందారు (కొండ్రోతు భాను భాస్కర రావు) గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.12,96,000/- ధరావత్తు : రూ.1,29,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.13,000/-
ఐటమ్ నెం.2 : పశ్చిమగోదావరి జిల్లా, ఉండి మండలం, ఉండి గ్రామ పంచాయితీ & గ్రామము వద్దగల డి.నెం.8-29, 8-44/2 (పాత), 8-54 (కొత్త)తో గల (55 చ।।గ।।లు + 40.50 చ।।గ।।లు + 16.00 చ।।గ।।లు) మొత్తము 111.5 చ।।గ।।లు విస్తీర్ణంతో ఉన్న క్రింది అంతస్తు యొక్క నివాస యోగ్యమైన భవనము శ్రీమతి చిన్నమిల్లి భాగ్య లక్ష్మి, భర్త: వెంకట సుబ్బయ్య గారి పేరున గల ఆస్తి నకు హద్దులు : ఉత్తరం : రాజ వీధి (రోడ్డు), తూర్పు : యాదగిరి కోటి రామ మూర్తి గారి ఆస్తి, దక్షిణం : రాజా వీధి (రోడ్డు), పడమర : కందుల రంగా గారి ఆస్తి.
రిజర్వు ధర : రూ.18,34,000/- ధరావత్తు : రూ.1,83,400/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.19,000/-

10) ఋణగ్రహీత పేరు : శ్రీ చీర్ల శివరామ్, తండ్రి : మాధవ వెంకట సత్యనారాయణ, 2-91, వర్థినం గ్రామం, పాలకొల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : శ్రీ కామిశెట్టి వల్లభ స్వామి, తండ్రి : సుబ్బారావు, 2-203, సెవెన్త్ డే స్కూల్ రోడ్, యడ్లపల్లి వారి తోట, రుస్తుంబాద, నరసాపురం - 534275
బకాయి మొత్తం : రూ.1,03,58,057.73 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పాలకొల్లు, పోలిశెట్టి వారి వీధి, డి.నెం.31-3-16 దగ్గరలో గల, ఆర్.ఎస్.నెం.210 లోని మొత్తము 345.5.480 చ।।గ।।లు విస్తీర్ణంతో ఉన్న ఖాళీ స్థలము చీరాల శివరామ్ పేరున ఉన్న ఆస్తి హద్దులు : ఉత్తరం : కొండేటి సుబ్బారావు & ఇతరుల యొక్క స్థలము, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, తూర్పు : దివి పెద్దింట్లు యొక్క భవనం మరియు ఇతరులు, పడమర : సానిశెట్టి హనుమంతరావు యొక్క స్థలం.
రిజర్వు ధర : రూ.69,62,000/- ధరావత్తు : రూ.6,96,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.70,000/-

11) ఋణగ్రహీత : శ్రీ ఎలిపిన జాన్ విజయకర్, తండ్రి : చిన్న సుబ్బారావు, డి.నెం.15-10-10, బాపూజీనగర్, కొవ్వూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534350.
హామీదారులు : శ్రీ కట్టా సత్యబిందు, భర్త : వెంకట రామకృష్ణ, డి.నెం.8-12, పిట్టల వేమవరం రోడ్డు, వదలి, పెనుగొండ మండలం, సిద్ధాంతం, పశ్చిమ గోదావరి జిల్లా-534326
బకాయి మొత్తం : రూ.63,55,832.36 /- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ఎస్ఆర్‌ఓ & మండలం నందలి కొండ్రుప్రోలు రెవెన్యూ గ్రామము, బంధకవివారిపాము గా పిలువబడే ఆర్ఎస్ నెం.310 వద్దగల మొత్తము ఎ 1.23 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు ఆర్ఎస్ నెం.309/1 వద్దగల ఎ 0.91 సెంట్లు భూమి ఏలూరు ఆర్.డి.ఓ వారి డి.డిస్ నెం. 1882/2014 (ఎన్‌డిటి) తేది.24.11.2014. ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్పు చేయబడిన, సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఖాళీ ప్లాటులో గల భూమి యొక్క ఆస్తి.
ఆస్తి -1 నివాసయోగ్యమైన ప్లాటు నెం.1 యొక్క విస్తీర్ణం 299.48 చ।।గ।।లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-4 యొక్క స్థలం 74-45", దక్షిణం : 30 అడుగుల వెడల్పు గల రోడ్ 39'-2", పడమర : తాళ్ళప్రగడ వెంకయ్య గారి భూమి 75-0", ఉత్తరం : ఇతరుల భూమి 33-"0".
ఆస్తి -2 నివాసయోగ్యమైన ప్లాటు నెం.2 యొక్క విస్తీర్ణం 220.48 చ।।గ।।లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-3 యొక్క స్థలం 46-0", దక్షిణం : ఇతరుల భూమి 45'-5", పడమర : తాళ్ళప్రగడ వెంకయ్య గారి స్థలం 45-2", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 41-"8" చ।।గ।।లు.
ఆస్తి -3 నివాసయోగ్యమైన ప్లాటు నెం.3 యొక్క విస్తీర్ణం 169.87 చ।।గ।।లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-6 యొక్క స్థలం 46-"8", దక్షిణం : ఇతరుల భూమి 33'-0", పడమర : ప్లాటు నెం.-2 యొక్క స్థలం 46'-0", ఉత్తరం : 30 అడుగుల రోడ్ 33-'0".
ఆస్తి -4 నివాసయోగ్యమైన ప్లాటు నెం.4 యొక్క విస్తీర్ణం 271.77 చ।।గ।।లు హద్దులు : తూర్పు : ప్లాటు నెం.-5 యొక్క స్థలం 73-"10", దక్షిణం : 30 అడుగుల రోడ్ 33-'0"., పడమర : ప్లాటు నెం.-1 యొక్క స్థలం 74'-5", ఉత్తరం : 33 అడుగుల రోడ్ 33-'0".
ఈ పై హద్దుల మధ్య మొత్తం 961.60 చ।।గ।।లు ఆస్తి నెం-1 నుండి ఆస్తి -4 వరకు అన్ని అనుభుక్త హక్కులతో.
రిజర్వు ధర : రూ.36,78,000/- ధరావత్తు : రూ.3,67,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.37,000/-

12) ఋణగ్రహీత : శ్రీ కొంతం రామ వెంకట సూర్యనారాయణ, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.3-266, పి.పి.రోడ్డు, కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎదురుగా, వీరవాసరం, పశ్చిమ గోదావరి జిల్లా. హామీదారు : శ్రీమతి గుడాల మంగతాయారు, భర్త : శ్రీ శ్రీహరి గోపాలరావు, 7-47, రాఘవ రైస్‌మిల్ ఎదురుగా, పి.పి.రోడ్డు, వీరవాసరం, పశ్చిమ గోదవారి జిల్లా
బకాయి మొత్తం : రూ.46,79,716.01 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : భీమవరం, భీమవరం మున్సిపాలిటీ పరిధి, గునుపూడి, మారుతి నగర్, ఆర్ఎస్ నెం.216లో ప్లాటు నెం.9 నందు గల యావత్తు ఆస్తి శ్రీ కొంతం రామ వెంకట సూర్యనారాయణ గారి పేరున ఉన్నది. ఆస్తి యొక్క హద్దులు : తూర్పు : ప్లాటు నెం.15లో స్థలం, దక్షిణం : ప్లాటు నెం.10లోని టి.త్రినాధ్ గారి స్థలం, పడమర : 33 అడుగుల లేఅవుట్ రోడ్, ఉత్తరం : ప్లాటు నెం.8లోని టి.సి వెంకటేశ్వర రావు గారి స్థలం.
రిజర్వు ధర : రూ.48,92,000/- ధరావత్తు : రూ.4,89,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.49,000/-

13) ఋణగ్రహీత పేరు : శ్రీ కొత్తపల్లి రమేష్ రాజు, తండ్రి : శ్రీ కె. సాంబ రాజు, డి.నెం.17-23, గాంధీనగర్, పెదపుల్లేరు దగ్గర, ఉండి, పశ్చిమగోదావరి జిల్లా-534199. సహ-ఋణగ్రహీత : శ్రీమతి కొత్తపల్లి మౌనిక, భర్త : శ్రీ రమేష్ రాజు, డి.నెం.17-23, గాంధీనగర్, పెదపుల్లేరు దగ్గర, ఉండి, పశ్చిమగోదావరి జిల్లా-534199.
బకాయి మొత్తం : రూ.56,42,716.21 పై + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం, తణుకు మున్సిపల్ ఏరియా, సజ్జాపురం గ్రామం & ఎస్ఆర్‌ఓ, ఆర్ఎస్ నెం.30, డి.నెం.25-39-1 వద్ద మొత్తం 1119 చ।।గ।।లలో 28-5 చ।।గ।।ల అవిభాజ్యమైన వాటా కలిగిన 1000 చ।।అ।।లలో ఉన్న "శ్రీ అనూష ఎన్‌క్లేవ్" అపార్ట్‌మెంట్, ఫస్ట్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.1 యావత్తు శ్రీ కొత్తపల్లి రమేష్ రాజు గారి పేరున ఉన్నది. అపార్ట్‌మెంట్ నకు హద్దులు : ఉత్తరం : రాష్ట్రపతి రోడ్, తూర్పు : మున్సిపల్ రోడ్, పడమర : మున్సిపల్ రోడ్, దక్షిణం : కటారి సూర్యనారాయణ గారి ఇల్లు, ఫ్లాట్ నకు హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, తూర్పు : 6 అడుగుల వెడల్పు గల వరండా, పడమర : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.2.
రిజర్వు ధర : రూ.20,00,000/- ధరావత్తు : రూ.2,00,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

14) ఋణగ్రహీత : శ్రీ మల్లిరెడ్డి దొరబాబు, తండ్రి : శ్రీ భాస్కరరావు, డో.నెం. 2-163, రెడ్డివారి వీధి, కాకుల ఇల్లింద్రపర్రు, ఇరగవరం మండలం, తణుకు-534211, ప।।గో।। జిల్లా హామీదారు : శ్రీమతి పాతూరి సీతాదేవి, భర్త : లేటు వెంకటరావు, డో.నెం.35-20-1, బ్యాంకు కాలనీ, గురజాడ స్కూల్, తణుకు-534211, ప।।గో।। జిల్లా.
బకాయి సొమ్ము : రూ.65,09,558.10 పై. + వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మున్సిపాలిటీ ఏరియా, డి.నెం. 35-16-1, ఆర్.ఎస్. నెం. 73/5 వద్ద 1033 చ।।గ।।ల విస్తీర్ణం కల నివాస ఖాళీ భూమి యావత్తు ఆస్తి శ్రీ పాతూరి సీతాదేవి గారి పేరున ఉన్నది. హద్దులు : ఉత్తరం : పోలిరెడ్డి వెంకటరత్నమ్మ గారి స్థలం, తూర్పు : నంది సత్యనారాయణ గారి స్థలం, దక్షిణం : సర్కారు పుంత, పడమర : పాతూరి వెంకటరావు గారి స్థలం.
రిజర్వు ధర : రూ.85,00,000/- ధరావత్తు : రూ.8,50,000/- బిడ్ పెంపుదల : రూ.85,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 29.11.2023 మ.12.00 గం.నుండి సా.5.00 గం.వరకు (10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో)

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమున నియమ నిబంధనలు కొరకు దయచేసి https://ibapi.in లింక్‌ను సందర్శించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఉమ్మడి ఫ్లాట్ ఫారం) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com

ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 10.11.2023, ప్రదేశం : భీమవరం
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

ఏపీసీసీ ఉపాధ్యక్షుడిగా బిషప్ జాన్ ఎన్నిక



ఏపీసీసీకి ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ చర్చెస్ (ఏపీసీసీ) ఉపాధ్యక్షునిగా నగరానికి చెందిన ఐసీఎం సంఘాల అధ్యక్షులు బిషప్ జాన్ఎస్‌డీ రాజు ఎన్నికయ్యారు. ఈ మేరకు బిషప్ జాన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 1943వ సంవత్సరంలో ఏపీసీసీ ప్రారంభించబడినప్పటి నుంచి రాష్ట్రంలో క్రైస్తవుల పరిరక్షణకు విశేషంగా కృషి చేస్తోందన్నారు. శనివారం గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో జరిగిన సంస్థ సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగిందన్నారు. నూతన అధ్యక్షునిగా ఏఈఎల్‌సీ మోడరేటర్ బిషప్ కేఎఫ్ పరదేశి బాబు, ప్రధాన కార్యదర్శిగా సీఎస్ఐ ట్రస్ట్ అసోసియేషన్ సభ్యుడు గోవాడ సుధీర్, కోశాధికారిగా జయరావు ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం కార్యవర్గ సమావేశంలో క్రైస్తవ సంఘాలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను చర్చించామని, ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో జరిగిన సమావేశం వివరాలను సభ్యులకు వివరించామని తెలిపారు.



గునుపూడి దేవస్థానం వద్ద భక్తుల కోసం ఏర్పాటు భారీ పందిరి



ఆలయం లోపల ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

కార్తీకం.. పరమ పవిత్రం



శ్రీఉమాసోమేశ్వర స్వామి వారు

- 14 నుంచి డిసెంబర్ 12 వరకు కార్తీక మాసోత్సవాలు
- గునుపూడి సోమారామంలో ముమ్మరంగా ఏర్పాట్లు

భీమవరం(ప్రకాశం చౌక్) : హిందువులు పరమ పవిత్రంగా భావించే కార్తీక మాసోత్సవాలకు జిల్లాలోని ప్రముఖ ఆలయాలు ముస్తాబవుతున్నాయి. ఈ నెల 14వ తేదీ నుంచి వచ్చే నెల 12వ తేదీ వరకు కార్తీక మాసం ఉండనుండటంతో ఆయా ఆలయాల్లో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతు న్నాయి. భీమవరం గునుపూడిలోని పంచారామక్షేత్రం (సోమరామం) శ్రీఉమాసోమేశ్వర జనార్దనస్వామివారి దేవస్థానంలో ఇప్పటికే చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ఆలయం లోపల, బయట ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా మంచినీరు, టాయిలెట్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. విద్యుత్ దీపాలకరణ, క్లాత్ డైకరేషన్ పనులు పూర్తి చేశారు. లైటింగ్, శానిటేషన్ పనులు చేస్తున్నారు. దేవదాయశాఖ, పోలీసు, మున్సిపాలిటీ, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి.

ప్రతి సోమవారం లక్షలాది మంది భక్తులు రాక

కార్తీకమాసంలో ప్రతి సోమవారం లక్షకు మించి భక్తులు శ్రీఉమాసోమేశ్వరస్వామి వారిని దర్శించుకుంటారు. సాధారణ రోజుల్లో 30 నుంచి 40 వేల మంది భక్తులు పంచారామాన్ని దర్శిస్తారు. దేవస్థానంలో శ్రీపార్వతీదేవి, శ్రీఅన్నపూర్ణదేవి అమ్మవార్లు కొలువై ఉన్నారు. కార్తీకమాసం నెల రోజుల పాటు శ్రీఉమాసోమేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్విరామంగా జరుగుతాయి. అలాగే అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

నిత్యాన్నదానం

కార్తీక మాసం నెల రోజుల పాటు పంచారామక్షేత్రం వద్ద భక్తులకు అన్నసమారాధన కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తారు. సోమవారం 70 వేల మందికి పైనే భోజన ప్రసాద వితరణ చేస్తారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నదానం నిర్విరామంగా జరుగుతుంది.



ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ

90 శాతం ఏర్పాట్లు పూర్తి



పంచారామక్షేత్రంలో కార్తీక మాసోత్సవాల నిర్వహణకు ఇప్పటికే 90 శాతం ఏర్పాట్లు చేశాం. ప్రత్యేక క్యూలైన్లు, చలువపందిళ్లు ఏర్పాటు చేశాం. భక్తులు రద్దీ దృష్టిలో పెట్టుకుని వారికి ఇబ్బందులు లేకుండా మూడు రకాల క్యూలైన్లు ఏర్పాటు చేశాం. దేవస్థానంలో భక్తులు అభిషేకాలు, కార్తీక నోములు నోచుకోవడానికి ప్రత్యేక ప్రదేశాలు కేటాయించాం.

– డి.రామకృష్ణంరాజు, ఈఓ, పంచారామక్షేత్రం

14న జిల్లా జట్ల ఎంపిక పోటీలు

జంగారెడ్డిగూడెం: ఏలూరు ఇండోర్‌స్టేడియంలో ఈ నెల 14వ తేదీన జిల్లా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ అండర్–14, అండర్–17 విభాగాల్లో ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీలు మల్లేశ్వరరావు, రాజేంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. అలాగే ఈ నెల 15న బ్రాహ్మణగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బాలుర బ్యాడ్మింటన్, 17న కె.గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్నికాయిట్ ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు చైల్డ్ ఐడీ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

వాలీబాల్‌లో సత్తా చాటిన పశ్చిమ బాలికలు

అరకులోయ టౌన్: ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కంతబౌంషుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అండర్–14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో విశాఖపట్నం జట్టు, ద్వితీయస్థానంలో చిత్తూరు జట్టు, తృతీయస్థానంలో శ్రీకాకుళం జట్టు నిలిచింది. బాలికల విభాగంలో ప్రథమస్థానంలో గుంటూరు జట్టు, ద్వితీయ స్థానంలో విశాఖపట్నం జట్టు, తృతీయ స్థానంలో పశ్చిమగోదావరి జట్టు నిలిచాయి. విజేతలకు ఇన్‌చార్జి డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు పతకాలు, ధ్రువపత్రాలు, షీల్డులు అందజేశారు. మూడు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 26 జట్లు పాల్గొన్నాయి. విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో చెల్లయ్య, డీఎస్‌డీవో జగన్ మోహన్‌రావు, స్కూల్స్ గేమ్స్ జిల్లా సెక్రటరీ సూరిబాబు, నియోజక ఇన్‌చార్జి సత్యవతి పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ
యూనిట్ ఆఫీస్ - తణుకు

టెండరు మరియు వేలం ప్రకటన

[illegible] ది.18-11-2023న [illegible]

క్ర.సం.	రకము	పరిమాణం / ఏలూరు	ధరావత్తు సొమ్ము
1	వరి యం.టి.యు – 7029	385.20 క్వింటాళ్ళు	రూ.2,00,000/-
2	వరి యం.టి.యు – 1061	109.50 క్వింటాళ్ళు	
3	వరి యం.టి.యు – 1061	48.00 క్వింటాళ్ళు	
4	వరి యం.టి.యు – 1121	160.00 క్వింటాళ్ళు	
5	తాలుగ	1.50 క్వింటాళ్ళు	
6	70 కే.జీ.ల డ్యామేజ్ సంచులు	10,000 సెంబర్లు	రూ.1,00,000/-
క్ర.సం.	రకము	కాకినాడ	ధరావత్తు సొమ్ము
1	వరి ఆర్.జి.యల్ – 2537	35-70 క్వింటాళ్ళు	రూ.4,00,000/-
2	వరి యం.టి.యు – 1064	1246.50 క్వింటాళ్ళు	
3	వరి యం.టి.యు – 1121	814.20 క్వింటాళ్ళు	
4	వరి పి.పి.టి. – 5204	44.00 క్వింటాళ్ళు	
5	[illegible] – 2–14	4.12 క్వింటాళ్ళు	రూ.1,00,000/-
6	[illegible] – 31	4.44 క్వింటాళ్ళు	
7	[illegible] – 52	0.08 క్వింటాళ్ళు	
8	[illegible]	1.02 క్వింటాళ్ళు	
9	తాలుగ	27.00 క్వింటాళ్ళు	
10	70 కే.జీ.ల డ్యామేజ్ సంచులు	1317 సెంబర్లు	రూ.10,000/-
11	30 కే.జీ.ల డ్యామేజ్ సంచులు	100 సెంబర్లు	

[illegible] ఆఫీసు నందు సంప్రదించగలరు.
[illegible]-98499 08713, 94405 69632, [illegible]-98499 08712, 94401 28889

గమనిక: [illegible]

[illegible] తణుకు



ట్రోఫీ అందుకుంటున్న బాలికల జట్టు



ట్రోఫీ అందుకుంటున్న బాలుర జట్టు

నెట్‌బాల్‌లో పశ్చిమ జట్లకు ద్వితీయ స్థానం

పాలకోడేరు: నెల్లూరు జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి 67వ స్కూల్ గేమ్స్ పోటీల్లో నెట్‌బాల్ అండర్–17 విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా జట్లు ద్వితీయ స్థానం సాధించాయి. ఈ సందర్భంగా బాలబాలికల జట్లను కోచ్, మేనేజర్ ఎన్.విజయలక్ష్మి, పి.దావూద్‌ఖాన్, పి.శ్రీనివాస్, వినీత్, విజయ్‌కుమార్‌లను పశ్చిమగోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు మల్లేశ్వరరావు, రాజేందర్ శనివారం అభినందించారు.

దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్

హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న బల్క్‌డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు, శారీరక ధారుడ్యం మరియు మంచి ఆరోగ్యం గల అభ్యర్థులు కావలెను.

2021 TO 2023 PASSED CANDIDATES

Job Title	Qualification	Age	Stipend (P.M)
Trainee Supervisor / Graduate Apprentice	B.Sc. Chemistry	21-25 yrs	Rs.18,000/-
	B.Pharmacy B.Tech (Chemical)	21-25 yrs	Rs.20,000/-
	M.Sc. (Organic Chemistry/ Analytical Chemistry	21-25 yrs	Rs.22,000/-
	M. Pharmacy (QA & RA)	21-25 yrs	Rs.24,000/-

గమనిక : పైన తెలిపిన కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు తమ బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికేట్స్ మరియు జిరాక్స్ కాపీలను తీసుకొని ఈ క్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు షిఫ్టులలో పనిచేయవలసి ఉంటుంది.

13-11-2023	ADITYA DEGREE COLLEGE Near KGRL Road, Dirusumaru Road, BHIMAVARAM
14-11-2023	SRI CR REDDY COLLEGE OF PHARMACY ELURU
15-11-2023	CSTS GOVT DEGREE COLLEGE JANGAREDDYGUDEM

INTERVIEW TIME : 9:00 AM TO 2:00 PM

సదుపాయాలు: 1) బ్యాచిలర్స్‌కు ఉచిత వసతి 2) ఉచిత యూనిఫాం 3) అర్హులైన వారికి PF, ESI ఇవ్వబడును, 4) భోజన ఖర్చులో రాయితీ

నిట్ విద్యార్థికి పవర్ లిఫ్టింగ్‌లో కాంస్యం



పవర్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం సాధించిన విద్యార్థితో నిట్ సిబ్బంది

తాడేపల్లిగూడెం: ఆలిండియా ఇంటర్ ఎన్ఐటీ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఏపీ నిట్ విద్యార్థి టి.మంజునాథ్ కాంస్య పతకాన్ని సాధించినట్లు నిట్ అధికారులు శనివారం సాయంత్రం తెలిపారు. పశ్చిమబెంగాల్ దుర్గాపూర్‌లోని నిట్‌లో ఈ నెల మూడో తేదీ నుంచి ఆరోతేదీ వరకు జరిగిన ఈ పోటీల్లో దేశంలోని 28 మంది నిట్ క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈసీఈ మూడో సంవత్సరం విద్యార్థి మంజునాథ్ ఈ పోటీల్లో పాల్గొని వంద ప్లస్ విభాగంలో, పవర్ లిఫ్టింగ్, బాడీబిల్డింగ్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనపర్చి కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారన్నారు. మంజునాథ్‌కు జిమ్‌ట్రైనీగా ఎం.సూర్యప్రకాష్ వ్యవహరించారు. ఏపీ నిట్ ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింపచేసిన మంజునాథ్‌ను నిట్ రిజిస్ట్రార్ దినేష్ పి.శంకరరెడ్డి శనివారం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి పతకాలను సాధించడం ఆనందంగా ఉందన్నారు. డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ వీరేష్‌కుమార్, సాస్ ఫ్యాకల్టీ కిరణ్ తీపర్తి, వి.సందీప్, కిరణ్‌కుమార్, యువరాజు, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఎస్‌బీఐ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్.రమణ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.99086 11188
ఆస్తి తనిఖీ కొరకు : 91003 49279 & 93939 44595

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకం దారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియచేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీతలు/హామీదారులు: మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి వేగేశ్న అన్నపూర్ణ, భర్త : వి. సూర్యనారాయణ రాజు, డి.నెం.26-10-1/2, శ్రీరాంపురం, భీమవరం, పశ్చిమగోదావరి – 534202. హామీదారులు : 1. శ్రీమతి వేగేశ్న అన్నపూర్ణ, భర్త : వి. సూర్యనారాయణరాజు, డి.నెం.3-173, గాంధీనగర్, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, గణపవరం, పశ్చిమగోదావరి – 534198. 2. శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు, తండ్రి : వి. సుబ్బరాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి – 534204. 3. శ్రీ వత్సవాయి సుబ్బరాజు, తండ్రి : శ్రీ వి. వెంకటపతి రాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి – 534204.
డిమాండ్ నోటీసు తేది: 04-02-2023 బకాయి మొత్తం: తేది.03-02-2023 నాటికి రూ.6,67,04,663/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును).

2 ఋణగ్రహీతలు/హామీదారులు: మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ వత్సవాయి శ్రీనివాస రాజు, తండ్రి : వి.సుబ్బరాజు, డి.నెం.26-10-1/1, శ్రీరాంపురం, భీమవరం, పశ్చిమగోదావరి – 534202. హామీదారులు : 1. శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు, తండ్రి : వి. సుబ్బరాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.02, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి – 534204. 2. శ్రీ వత్సవాయి లక్ష్మీ సురేఖ, భర్త : శ్రీ వి. శ్రీనివాస రాజు, సిల్వర్ స్ప్రింగ్స్, ఫ్లాట్ నెం.02, పెదమిరం గ్రామం, కాళ్ళ మండలం, భీమవరం రూరల్, పశ్చిమగోదావరి – 534204. డిమాండ్ నోటీసు తేది: 04-02-2023
బకాయి మొత్తం: తేది.03-02-2023 నాటికి రూ.6,60,91,734/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :

ఆస్తి-1 : శ్రీ వత్సవాయి సుబ్బరాజు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్‌ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం.26-10-1/2, ఆర్.ఎస్.నెం.90/1&8 లోని 484 చ॥గజాల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీ వత్సవాయి సుబ్బరాజు, తండ్రి: శ్రీ వి. వెంకటపతిరాజు గారికి చెందినది. (రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.228/2017, తేది.19.01.2017, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.6347/2018, తేది.28.11.2018). హద్దులు: తూర్పు: స్థలంలోకి దారి, దక్షిణం: వత్సవాయి శ్రీనివాసరాజు గారి స్థలం, పడమర: 40 అ॥ల మున్సిపల్ మాస్టర్ ప్లాన్ రోడ్డు, ఉత్తరం: కానుమూరి అచ్యుత సాయి ప్రసాద రామరాజు గారి టిన్ షెడ్.

రిజర్వు ధర : రూ.1,63,00,000/- ధరావత్తు : రూ.16,30,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి-2 : శ్రీ వత్సవాయి సుబ్బరాజు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్‌ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, పాత డి.నెం.27-3-13, కొత్త డి.నెం.26-10-1/1, ఆర్.ఎస్.నెం.90/7&8 లోని 205 చ॥గజాల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీ వత్సవాయి సుబ్బరాజు, తండ్రి : శ్రీ వి. వెంకటపతిరాజు గారికి చెందినది. (రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.6481/2005, తేది.22.10.2005, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.6347/2018, తేది.28.11.2018). హద్దులు: తూర్పు: నల్లపరాజు ఝాన్సీ లక్ష్మీ బాయి గారి స్థలం, దక్షిణం: 6 అ॥ల వెడల్పు దారి, పడమర: రంకిరెడ్డి సుబ్బమ్మ మరియు ఇతరుల స్థలం, ఉత్తరం: అంగదాల శేష గిరిరావు గారి స్థలం.

రిజర్వు ధర : రూ.72,00,000/- ధరావత్తు : రూ.7,20,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి-3 : శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్‌ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం.26-10-1/1, ఆర్.ఎస్.నెం.90/7&8 లోని 615 చ॥గజాల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు, తండ్రి : శ్రీ వి. సుబ్బరాజు గారికి చెందినది. (రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.5019/2016, తేది.16.08.2016, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.6347/2018, తేది.28.11.2018). హద్దులు: తూర్పు: ఈ ఆస్తికు దారి, దక్షిణం: వి. శ్రీనివాసరాజు గారి స్థలం, పడమర: ముదునూరి మురళీ కృష్ణరాజు & ఇతరుల స్థలం, ఉత్తరం: వత్సవాయి సుబ్బరాజు గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ.2,18,00,000/- ధరావత్తు : రూ.21,80,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఆస్తి-4 : శ్రీమతి వత్సవాయి లక్ష్మీ సురేఖ గారు తనఖాపెట్టిన స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, కొమరాడ రోడ్డు, భీమవరం ఎస్ఆర్‌ఓ పరిధి, పద్మాలయ థియేటర్ దగ్గర, సమీప డి.నెం.26-10-1/2, ఆర్.ఎస్.నెం.90/1&8 లోని 484 చ॥గజాల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీమతి వత్సవాయి లక్ష్మీ సురేఖ, భర్త : శ్రీ వి. శ్రీనివాసరాజు గారికి చెందినది. (రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.2924/2013, తేది.15.07.2013, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.1731/2022, తేది.28.02.2022). హద్దులు: తూర్పు: సిద్దాని భద్రయ్య & సన్స్ గారి ఆస్తి, దక్షిణం: హక్కుదారులకు సంబంధించిన ఆస్తి, పడమర: 40 అ॥ల మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: చెరువు నాగేంద్ర మరియు ఇతరుల ఆస్తి.

రిజర్వు ధర : రూ.1,61,00,000/- ధరావత్తు : రూ.16,10,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

గమనిక -1 : పైన పేర్కొన్న 4 ఆస్తులన్నీ ఒకే లాట్ గా మాత్రమే విక్రయించబడతాయి (ఆస్తి నెం.1,2&3 లు మెస్సర్స్ అన్నపూర్ణ ట్రేడర్స్ వారు తనఖా పెట్టినారు మరియు ఆస్తి నెం.4 మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్ వారు తనఖా పెట్టినారు. ఆస్తి నెం.4కు నేరుగా మార్గం లేదు మరియు ఆస్తి నెం.1 నుండి 4 ప్రక్క ప్రక్కనే ఉన్నాయి. అందుకే పై 4 ఆస్తులు ఒకే లాట్‌గా విక్రయించబడతాయి)
గమనిక -2 : పైన తెలిపిన ఆస్తులు మొత్తం అమ్ముడైన తర్వాతనే వేలం నిర్థారించబడును.

ఆస్తి-5 : శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు గారు తనఖాపెట్టిన స్థిరాస్తి: పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, భీమవరం ఎస్ఆర్‌ఓ పరిధి, రామాలయం దగ్గర, సమీప డి.నెం.26-10-1, ఆర్.ఎస్.నెం.90/2 లోని 459.80 చ॥గజాల విస్తీర్ణంలో షెడ్ తో గల నివాస స్థలం యావత్తు ఆస్తి శ్రీ వత్సవాయి శ్రీనివాసరాజు, తండ్రి : వి. సుబ్బరాజు గారికి చెందినది. (రిజిస్టర్డు డాక్యుమెంట్ నెం.3580/2014, తేది.03.09.2014, ఎమ్ఓడి డాక్యుమెంట్ నెం.1731/2022, తేది.28.02.2022). హద్దులు: తూర్పు: వేగేశ్న వెంకట రామ కృష్ణ సుబ్బరాజు గారి ఆస్తి, దక్షిణం: మున్సిపాలిటీ రోడ్డు, పడమర: వెలగల నాగిరెడ్డి మరియు ఇతరుల యొక్క ప్రహరీ గోడ, ఉత్తరం: వత్సవాయి సుబ్బరాజు గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ.1,53,00,000/- ధరావత్తు : రూ.15,30,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

గమనిక : పైన తెలిపిన ఆస్తి నెం.5 మెస్సర్స్ శ్రీనివాస ట్రేడర్స్‌నకు తనఖా పెట్టినారు.

ఇ-వేలం తేదీ : 21-12-2023 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:14-11-2023 నుండి 20-12-2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, లాగిన్, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టాట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక -1 : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును అమ్మకందారైన బ్యాంకు పేరు మరియు పాన్ నెం. విధిగా నమోదు చేసి ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 10-11-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Education

అడ్మిషన్లు ప్రారంభం

■ Diploma in Anesthesia (DANS) కు అడ్మిషన్స్ ప్రారంభం అర్హత: ఇంటర్మీడియట్ పాస్ (Any Group) అవ్వ పారా మెడికల్ కాలేజ్, (AP ప్రభుత్వంచే గుర్తింపు పొందినది). హుకుంపేట, రాజమండ్రి ✆ : 94402 37253 [R-1151367]

Real Estate

■ గుంటూరు జిల్లా గోరంట్ల, పెద్దకాకాని, అగతవరప్పాడు, వెనిగండ్ల, నంబూరు, కాజా, మంగళగిరి, నంబూరు ఏరియాలో అ.కో. డైరెక్ట్ పార్టీ.. 9032113388 [G-1154]

■ ఏలూరు ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో GNT రోడ్డుకు అతి దగ్గరలో DI ప్లాట్ 1350 చ॥గ॥ 2 రోడ్ల కార్నర్ స్థలం షెడ్డుతో సహా అమ్మకం. సంప్ర: 9491625715 [P-772810]

■ ఏలూరుకు 5KM గోపన్నపాలెం సెంటర్ లో వాటర్ ట్యాంక్ సర్కిల్ మధ్యలో య.1.90 సెంట్లు స్థలం, ఇళ్ళ స్థలాలకు విడిగా గాని ఏక మొత్తంగా గాని అమ్మబడును. సంప్ర: 9491625715 [P-772808]

■ తాడేపల్లి గూడెం రేడీ టు అక్యుపై తూర్పు ముఖం, పడమర ముఖం, ఉత్తర ముఖం, ఫ్లాట్స్ అమ్మకానికి కలవు . సంప్ర 9948933333. [C-1263395]

FLAT FOR SALE

■ భీమవరం సెయింట్ మేరీస్ హైస్కూల్ ఎదురుగా ఉన్న SR రెసిడెన్సీలో B-2 డబల్ బెడ్‌రూం ఫ్లాట్ (దక్షిణ సింహ ద్వారం) అమ్మకానికి కలదు. S.V. RAO పాలకొల్లు సంప్ర: 7995011725 [P-7779464]

■ భీమవరం 2 టౌన్ సుబ్బరాయుడు గుడి వెనుక వెస్ట్ ఫేసింగ్‌తో గృహ ప్రవేశమునకు సిద్ధముగా 2BHK ప్రీమియం ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలదు. సంప్ర: 7989318133. [C-777409]

HOUSE FOR SALE

■ ఏలూరు, శనివారపుపేట, దుగ్గిరాల మెయిన్ రోడ్డుకి అతిసమీపంలో నూతనంగా నిర్మించుచున్న ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఈస్ట్/వెస్ట్ అమ్మకమునకు కలవు. సంప్ర: 99488 47689. 95535 11126 [P-150]

స్థలం అమ్మబడును

■ వీరవాసరం నుండి మత్స్యపూరి వెళ్ళు రోడ్‌లో 1ఎకరం పొలం అమ్మకమునకు కలదు. సంప్ర: 7386164402. [C-1263392]

FACULTY TEACHERS

■ కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఉన్న జీసస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బోధించుటకు అనుభవం కలిగిన B.Ed టీచర్స్ కావలెను. Ph: 9963008962/ 8985222024 [H-788845]

Services

PAINTINGS

■ఓన్ బిల్డింగ్స్‌కు, అపార్ట్‌మెంట్స్‌కు పెయింటింగ్, డోర్ పాలిష్, POP సీలింగ్స్ చేయబడును. జిల్లాలో ఎక్కడయిన వర్క్ చేయబడును.సంప్ర: 9290578544 [P-192902]

FOR SALE

■డబల్ కలర్ A3 సైజు ఆఫ్‌సెట్ ప్రింటింగ్ మెషిన్ రన్నింగ్ కండీషన్ & 36 సైజు పేపరు, బోర్డు కటింగ్ మెషిన్ మోటరు కండీషన్ వర్కింగ్ కలది అమ్మకునకు కలవు. కోరుకొండ, తూ॥గో॥జిల్లా. ✆ : 99891 54661 [R-6319]

Wanted

■Wanted Teacher Reputed School in eluru physics, maths, english, urdu,pet in interview 15-11-2023 (wednesaday) salary negotiable.Cont: 94401441625 [P-772925]

■ మా సంస్థనందు P/F టైం వర్క్ చేయటకు టెన్త్/ఇంటర్/డిగ్రీ/MBA అభ్యర్థులు 50 మంది కావలెను. గృహిణులు అర్హులే. P/T-10K, F/T-22K ఆదాయం. వర్క్ ఫ్రం హోం ✆ 90309 98958 [B-454]

■ విజయవాడలో ఇంటి దగ్గరే వుండి పేషెంట్స్‌ని చూసుకొనుటకు మెడికల్ అనుభవం ఉన్న Female కేర్‌టేకర్ / నర్సులు కావలెను. రూమ్+భోజనం+మంచి జీతం ✆ 98853 99999 [B-486]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ మా ఆఫీసు న్యూ బ్రాంచ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్‌టైమ్ వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9177736926 [M-1221913]

■ భీమవరంలో చిన్న కిరాణా షాప్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. అనుభవం గల వారికి ఎక్కువ, అనుభవం లేని వారికి 8000. టైమింగ్స్: 9:00 AM to 8:30 PM. Ph: 9849887842 [H-193330]

■ హరేకృష్ణ హోండేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ : 18K. Ph: 9640468899, 9640258899 [HA-813]

■ MS కంపెనీ నందు టెలికాలర్స్ గా పనిచేయుటకు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్, మేల్/ఫీమేల్ వెంటనే కావలెను. అర్హత: 10th, జీతం: 16,000 నుండి 18,000 వరకు. ఫోన్ : 7416297427, 7032253968 [HA-783]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయు వారు RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000-40000/- ఫ్రీ రూమ్+భోజనం. Hyd.7993583999 [HA-831]

■ కోరమండల్ మన గ్రోమోర్ సెంటర్ ఆకీవీడు నందు పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను.లోకల్ వారికి ప్రాధాన్యత. అర్హత: ఇంటర్ & డిగ్రీ. సంప్ర: 9704789505, 8008002433 [P-779308]

■ Tanmayee ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, పైపుల రోడ్డు, విజయవాడ. RMPలు, ఆడ, మగ వర్కర్లు, వంట మనిషి కావలెను. వయస్సు: 20 నుండి 50 సం॥ Ph: 9652423559/ 7093911010/ 9573000987 [HA-767]

■ హైదరాబాదులో ఇంటి పని వంటపని మరియు పిల్లలను చూసుకొనుటకు 45 సం॥ లోపు ఆడ పనివాళ్ళు, జీతం: 15,000/- భోజన వసతి కల్పించబడును. Ph: 8143998280 [HA-14032]

■ పెదవేగిలో పరిశ్రమకు మరియు గోడౌన్ లీజుకు 100hp విద్యుత్ సౌకర్యంతో 45॥x85॥ మరియు 45॥x45॥ సైజులు గల రెండు షెడ్లు ఎకరం విస్తీర్ణంలో ఉన్నవి. పెదవేగి నుండి రాట్నాలమ్మ దేవాలయం(వయా) ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ రోడ్డులో కలదు.సంప్ర: 95507 25464, abhishek.ssmk @gmail.com [P-4]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

కోళ్ల వ్యర్థాల పట్టివేత



పట్టుకున్న కోళ్ల వ్యర్థాల వాహనంతో ఎస్సై చల్లా కృష్ణ

పెదపాడు : కోళ్ల వ్యర్థాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పెదపాడు ఎస్సై చల్లా కృష్ణ పట్టివేశారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం గుడిపాడు నుంచి వడ్డిగూడెం వైపు రహదారిలో నాలుగు టన్నుల కోళ్ల వ్యర్థాలతో వెళుతున్న మినీ వ్యాన్‌ను అడ్డుకుని సీజ్ చేశారు. డ్రైవర్, వాహన యజమాని, సరకు యజమానిలపై ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చేప నూనె స్వాధీనం



చేప నూనె వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

వీరవాసరం : మినీ వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న మూడువేల లీటర్ల చేప నూనెను పోలీసులు స్వాధీనం చేసుకుని, ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై పి.రమేష్ శనివారం చెప్పారు. ఎటువంటి బిల్లులు లేకుండా మినీ వ్యాన్‌లో సుమారు 3000 లీటర్ల చేప నూనె అక్రమంగా తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు వీరవాసరంలో తనిఖీలు చేయగా, చేప నూనె తరలిస్తున్న వ్యాన్‌ను అడ్డుకుని, డ్రైవర్‌తో సహా వ్యాన్‌ను జీఎస్టీ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. చేప నూనె రవాణాకు సంబంధించి అనుమతులు లేకపోవడాన్ని గుర్తించి జీఎస్టీ అధికారులు అతనికి రూ.65 వేలు జరిమానా విధించారన్నారు.

కట్నం వేధింపులపై కేసు నమోదు

భీమవరం : అదనపు కట్నం తీసుకురమ్మని వేధిస్తున్న భర్త దుర్గా హేమంత్‌కుమార్‌పై రాయలం గ్రామానికి చెందిన టి.తేజస్విని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు శనివారం తెలిపారు. 2020లో వివాహం కాగా అదనపు కట్నం కోసం వేధిస్తున్నట్లు తెలిపారు. టూటౌన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆవుల రవాణాపై కేసు నమోదు

కంటైనర్‌లో 20 ఆవులను తరలిస్తుండగా వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు సీఐ అడబాల శ్రీను శనివారం తెలిపారు. హనుమాన్ జంక్షన్‌లో విక్రయించేందుకు అన్నవరం నుంచి ఆవులను తీసుకువెళుతున్నారన్నారు. ఆవులను గో సంరక్షణ కేంద్రానికి తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

కాళ్ల: భర్త దాడిలో తీవ్రగాయాలపాలై ఓ వివాహిత చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. వివరాలిలా ఉన్నాయి. కాళ్ల గ్రామానికి చెందిన ఉండ్రాళ్ళ ఏసు, దుర్గ (28) భార్యాభర్తలు. ఎనిమిదేళ్ల క్రితం వీరికి వివాహమైంది. ముగ్గురు సంతానం. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో ఈనెల 7వ తేదీన పుట్టింటికి వెళతానని భార్య దుర్గ చెప్పడంతో వివాదం తలెత్తి భర్త ఏసు ఆగ్రహంతో ఆమెను కొట్టాడు. దీంతో ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. వెంటనే చికిత్స నిమిత్తం భీమవరం ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కోసం విజయవాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి సోదరి ఆకుమర్తి హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీఎస్ వీరభద్రరావు కేసు నమోదు చేశారు. శనివారం ఆకివీడు సీఐ సత్యనారాయణ, స్థానిక రెవెన్యూ సిబ్బందితో ఘటన స్థలాన్ని పరిశీలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఖాకీవనం.. గుర్వాయిపాలెం

- ఆ గ్రామంలో అడుగడుగునా పోలీసులే
- ఒకే గ్రామంలో 110 మందికి పైగా పోలీసు ఉద్యోగాలు
- సెలక్షన్‌కు వెళితే.. కొలువు గ్యారంటీ!
- పోలీసు ఊరుగా ప్రసిద్ధి చెందిన వైనం

గుర్వాయిపాలెం.. ఆ గ్రామం పేరు వింటేనే.. పోలీసు ఊరా అని అడుగుతారు. అంతలా ప్రసిద్ధి చెందడానికి కారణం.. ఆ ఊళ్లో సగటున ప్రతి ఆరు ఇళ్లకూ ఒక పోలీసు ఉండటమే. ఆ గ్రామం నుంచి ఏకంగా 110 మందికి పైగా పోలీసు ఉద్యోగాల్లో ఉన్నారంటే దాని ప్రత్యేకతను అర్థం చేసుకోవచ్చు. గుర్వాయిపాలెం నుంచి పోలీస్ సెలక్షన్‌కు వెళుతున్నారంటే.. కొలువు ఖాయం అనే పేరు ఏర్పడిపోవడం గమనార్హం.





గుర్వాయిపాలెం గ్రామం (వ్యూ)

సండే స్పెషల్

సాక్షి, పశ్చిమగోదావరి డెస్క్: తాడేపల్లిగూడెం మండలంలోని మిలట్రీ మాధవరం పేరు వినే ఉంటారు.. అక్కడ ఒక్కో గడపకు ఒక్కో సైనికుడు దేశ రక్షణలో సేవలందిస్తున్నారు. అదే తరహాలో కలిదిండి మండలం గుర్వాయిపాలెం పోలీసు ఊరుగా పేరు గడించింది. పోలీసు సెలక్షన్లు జరిగితే ఈ గ్రామం నుంచి వెళ్లిన యువతకు కొలువు ఖాయం అనే నానుడి మూడు దశాబ్దాలుగా కొనసాగుతోంది. దాదాపు 34 సంవత్సరాల క్రితం కొందరు సాధించిన పోలీసు ఉద్యోగాల స్ఫూర్తితో గ్రామ యువత పట్టుదలతో పోలీసు కొలువులు సాధిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకొన్నారు. ఈ ఒరవడి ప్రతి తరం కొనసాగిస్తుండటం విశేషం. గుర్వాయిపాలెంలో ప్రధాన వృత్తి వ్యవసాయం. ఇక్కడ గ్రామ జనాభా 2848. ఓటర్లు 2207 మంది. మొత్తం 652 కుటుంబాలు నివసిస్తున్నాయి.

తొలి తరం స్ఫూర్తి ప్రదాతలు..

గుర్వాయిపాలెంలో తొలుత యార్లగడ్డ నాంచారయ్య కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొందారు. తర్వాత గోదావరి రంగయ్య, రాజమ్మల కుమారులు మురళి (రిటైర్డ్ ఇంటెలిజన్స్ డీఎస్పీ, విజయవాడ,), ఉమామహేశ్వరరావు (సీసీఎస్, ఏఎస్ఐ, మచిలీపట్నం), శ్రీనివాసరావు (సీసీ డీఎస్పీ, గుడివాడ) 1988–89 బ్యాచ్‌లలో ఒకేసారి ఎంపికయ్యారు. ఇదే బ్యాచ్‌లో గ్రామానికి చెందిన పయ్యోద్దు ప్రకాశరావు ఉద్యోగం సాధించారు. తర్వాత ఒకే కుటుంబానికి చెందిన బొల్లా రాంబాబు, బొల్లా వెంకటేశ్వరరావు, పోసిన శ్రీనివాసరావు, పోసిన నాగరాజు, పడమటి రామకష్ణ, పడమటి రవికాంత్, బత్తిన కూర్మారావు, బత్తిన ఆదినారాయణ.. ఇలా కొలువులు పొందారు. మొత్తం గ్రామంలో సుమారు 55 కుటుంబాల నుంచి పోలీసు ఉద్యోగాలు పొందారు. డీఎస్పీ–1(రిటైర్డ్), ఎస్ఐలు 5, ఏఎస్ఐ 6, హెడ్ కానిస్టేబుళ్లు 5, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఇతర సిబ్బంది కలిపి మరో 100 మంది పైనే ఉంటారు.

ఆటలంటే అమితమైన ప్రేమ...

ఈ గ్రామం పూర్వం కబడ్డీ ఆటకు పెట్టింది పేరు. శారీరక దారుఢ్యం కోసం గ్రామంలోని యువకులు నిత్యం గ్రామ పాఠశాల వద్ద వ్యాయామం చేస్తారు. దీంతో పోలీసు సెలక్షన్లు వచ్చినప్పుడు గ్రామం నుంచి వెళ్లిన యువకులు రన్నింగ్, హైజంప్, లాంగ్‌జంప్, 100 మీటర్లు, 200 మీటర్ల పోటీల్లో మెరుగైన ప్రతిభ చూపుతున్నారు. గ్రామంలో వాలీబాల్, క్రికెట్ వంటి ఆటలు ప్రస్తుతం ఎక్కువగా ఆడుతున్నారు. ఏదోక రూపంలో నిత్య వ్యాయామం ఉండటం వల్ల పోలీస్ సెలక్షన్స్‌లో వీరు ప్రతిభ చూపుతున్నారు. ప్రస్తుత ఆకివీడు ఎస్ఐ బి.నాగబాబు, విజయవాడ ఆక్టోపస్ ఎస్ఐ జాన్, ఏలూరు ఆర్ఎస్ఐ వెంకటేష్, విజయవాడ ఇంటెలిజెన్స్ ఎస్ఐ రాజేష్, మంగళగిరి ఆర్ఐ సుభాష్‌చంద్ర బోష్.. ఇలా అనేక మంది గుర్వాయిపాలెం నుంచి వెళ్లినవారే. ఇటీవల ఏలూరులో జరిగిన ఎస్ఐ సెలక్షన్లకు ఈ గ్రామం నుంచి 10 మంది వెళ్లారు.



క్రికెట్ ఆటలో నిమగ్నమైన గ్రామ యువత

గ్రామంలో స్ఫూర్తిని నింపాం



మా తల్లిదండ్రులు గోదావరి రంగయ్య, రాజమ్మ మా సోదరులు ముగ్గురిని పోలీసు ఉద్యోగాలకు ప్రోత్సహించారు. దీంతో గ్రామంలో యువతకు పోలీసు ఉద్యోగాల్లో చేరాలనే స్ఫూర్తి కలిగింది. ఒకరిని చూసి మరొకరు పోలీసు కొలువులు సాధించారు. గ్రామానికి చెందిన అనేక మంది ప్రస్తుతం వివిధ స్థాయిల్లో పనిచేస్తున్నారు. గుర్వాయిపాలెం బిడ్డగా నేను ఎంతో గర్వపడుతున్నాను.

– గోదావరి ఉమామహేశ్వరరావు, సీసీఎస్, ఏఎస్ఐ, మచిలీపట్నం

పోలీసు సేవలకు ముగ్గురు బిడ్డలను అందించా..



నా ముగ్గురు బిడ్డలను పోలీసు సేవ చేయడానికి అందించా. మా కుటుంబం గ్రామంలో అనేక మందికి స్ఫూర్తిని నింపింది. ఎందరో పోలీసు ఉద్యోగాలు సాధించారు. మా ఊరి పేరు చెప్పగానే పోలీసు ఊరు అంటున్నారు. ఇది ఎంతో గర్వంగా ఉంది. మరింత మంది పోలీసు కొలువులు సాధించాలి. గ్రామానికి పేరు తీసుకురావాలి.

– గోదావరి రాజమ్మ (94 సంవత్సరాలు), గుర్వాయిపాలెం

ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతోనే..



పోలీసు శాఖలో ఉద్యోగం సాధించి ప్రజలకు సేవ చేయాలనే కోరిక ముందు నుంచి ఉంది. అప్పటికే మా ఊరు నుంచి అనేక మంది పోలీసు ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు. నేటి యువత ముందుగా ఒక లక్ష్యాన్ని నిర్ణయించి కృషి చేస్తే కచ్చితంగా విజయం సాధిస్తారు. పోలీసు, ఆర్మీ, నేవీ ఇలా డిఫెన్స్ ఉద్యోగాలకు ప్రయత్నించే యువతీ యువకులు ఉదయపు వ్యాయామాన్ని క్రమం తప్పకుండా చేయాలి.

– బి.నాగబాబు, ఎస్ఐ, ఆకివీడు

ఎంతో గర్వంగా ఉంది



మా ఊరి నుంచి ఎక్కువ మంది పోలీసు శాఖలో సేవలందించడం గర్వంగా ఉంది. పోలీసు సెలక్షన్లలో మా గ్రామ యువత వెళితే కచ్చితంగా కొలువు సాధిస్తారనే నమ్మకం ఏర్పడింది. యువకులు నిత్యం శారీరక దారుఢ్యం పెంపొందించుకునేందుకు ఎంతో కృషి చేస్తారు. మా గ్రామాన్ని పోలీసు ఊరు అని అందరూ అనడం సర్పంచ్‌గా నాకు గొప్పగా ఉంది.

– బత్తిన ఉమామహేశ్వరరావు, సర్పంచ్, గుర్వాయిపాలెం

భార్యపై హత్యాయత్నం కేసులో భర్తకు ఏడాది జైలు

పాలకోడేరు: మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదనే ఆగ్రహంతో భార్యను సజీవదహనం చేసేందుకు యత్నించిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం పెన్నాడకు చెందిన కానూరు నాగబాబు వడ్రంగి పని చేస్తూ జీవిస్తున్నాడు. ఇతనికి వివాహమై ఒక కుమారుడు ఉన్నాడు. నాగబాబు రోజూ మద్యం తాగి ఇంటికి వచ్చి భార్య నాగలక్ష్మిని వేధిస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో గత ఏడాది నవంబర్ 8వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో మద్యం తాగడానికి డబ్బులివ్వాలని భార్యను అడిగాడు. తన వద్ద లేవని చెప్పడంతో ఆమె వంటిపై టిన్నర్ పోసి అగ్గిపుల్ల గీసి నిప్పంటించాడు. మంటల్లో కాలిపోతున్న ఆమెను చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పి భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు. బాధితురాలికి పలు కాలిన గాయాలు కాగా, ఆమె ఫిర్యాదు మేరకు పాలకోడేరు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో శుక్రవారం విచారణ జరగగా, నిందితుడి నేరం రుజువు కావడంతో అతనికి ఏడాది జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి శుక్రవారం తీర్పు చెప్పారు. సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సీహెచ్ వంశీధర్ వాదనలు వినిపించగా, సాక్షులను సకాలంలో హాజరుపరిచి, నిందితుడికి శిక్ష పడేలా పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు, కోర్టు కానిస్టేబుల్ సహకరించారు.

రోడ్డు ప్రమాదంలో చికెన్ షాపు వర్కర్ మృతి

ఏలూరు టౌన్: బైక్‌పై హైదరాబాద్ వెళుతూ ఏలూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఓ చికెన్‌షాపు వర్కర్ దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు హుకుంపేట పంచాయతీ, నామవరం డీ–బ్లాక్‌కు చెందిన మంగర విజయ మార్కేండేయులు (24) హైదరాబాద్‌లోని ఒక చికెన్ షాపులో పనిచేస్తూ ఉంటాడు. అతనికి భార్య శివదుర్గ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. చికెన్ షాపులో పనిచేయడానికి తన గ్రామం నుంచి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు మోటారు సైకిల్‌పై బయలుదేరాడు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తరువాత ఏలూరు సమీపంలోని ఆశ్రం అసుపత్రి వద్ద గుర్తు తెలియని వాహనం అతనిని ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో మార్కండేయులు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏలూరు రూరల్ ఎస్సై కె.రాజారెడ్డి తన సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం శవ పంచనామా జరిపి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించనున్నారు. రూరల్ ఎస్సై కె.రాజారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ.. ఏఎస్సైకి గాయం

చినకాపవరంలో రోడ్డుపై బైఠాయించి నిరసన

ఆకివీడు: చినకాపవరం గ్రామంలో రెండు వర్గాల మధ్య శనివారం రాత్రి తీవ్ర స్థాయిలో జరిగిన ఘర్షణలో ఏఎస్సైకు గాయమైంది. కాగా ఇరువర్గాలూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆయా వర్గాల మధ్య సమన్వయం కుదిర్చేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నించినా ఫలించలేదు. సంఘటనా స్థలానికి డీఎస్పీ శ్రీనాథ్, ఆకివీడు సీఐ సత్యనారాయణ చేరుకుని ఇరువర్గాలతో శనివారం రాత్రి వరకు 10 గంటల వరకు చర్చలు జరిపారు.

ఇదే కారణం..

గ్రామాల్లో క్రైస్తవులు ఏడాదికి ఒకసారి నిర్వహించే దండయాత్ర కార్యక్రమాన్ని శనివారం చినకాపవరం గ్రామంలో నిర్వహిస్తుండగా కాపులపేటలో కొంత మంది దీనిని అడ్డుకున్నారు. దీంతో వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. అనంతరం సాయంత్రం ఇరువర్గాలు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. రాళ్లు, సీసాలతో ఇరువర్గాలు ఘర్షణకు దిగారు. ఘర్షణలో ఏఎస్ఐ సత్యనారాయణ, మరి కొంతమందికి గాయాలయ్యాయి. సంఘటనలో రెండు మోటార్ సైకిళ్లు ధ్వంసమయ్యాయి. వర్గాలు రహదారిపై రాత్రి పదిన్నర గంటల వరకు ఆందోళన కొనసాగించారు. దీంతో ట్రాఫిక్ స్తంభించింది.



ఆందోళనకారులతో చర్చలు జరుపుతున్న పోలీసులు

టీడీపీలో రచ్చకెక్కిన వర్గ విభేదాలు

మద్దిపాటి, లంక తీరుపై మండిపడ్డ సొంత పార్టీ నేతలు

ద్వారకాతిరుమల: జెండా మోస్తున్న నాయకులు, కార్యకర్తలను పట్టించుకోకుండా, అనర్హులను వెనకేసుకుని తిరుగుతూ టీడీపీని భ్రష్టు పట్టిస్తున్నారని టీడీపీ గోపాలపురం నియోజకవర్గ వాణిజ్యసెల్ విభాగం అధ్యక్షులు యిమ్మడి రత్నాజీ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వైష్ణవి అతిథి గృహంలో శనివారం ఏర్పాటు చేసిన అసమ్మతి నాయకుల విలేకర్ల సమావేశంలో రత్నాజీ మాట్లాడారు. కష్టకాలంలో టీడీపీకి తాము అండగా నిలిచామన్నారు. గతంలో పార్టీ పదవులు అనుభవించి, పార్టీ కార్యక్రమాల్లో పైరవీలు సాగించిన నేతలు కొందరు గడచిన నాలుగున్నరేళ్లుగా పార్టీకి దూరంగా ఉన్నారన్నారు. అయినా తాము పార్టీని భుజస్కంధాలపై మోస్తూ వచ్చామన్నారు. అలాంటి తమను ప్రస్తుతం కొందరు నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరం పెడుతూ, ఇప్పటివరకు ఇంట్లో పడుకున్న నాయకులను బయట తిప్పుతూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని మండిపడ్డారు. వీటిని పార్టీ అధినాయకుడి దృష్టికి తీసుకువెళతామన్నారు. అనంతరం టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కూరాకుల బుజ్జి మాట్లాడుతూ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మద్దిపాటి వెంకట్రాజు ఈనెల 9న ద్వారకాతిరుమల ఎస్సీ కాలనీలో, 10న బీసీ కాలనీలో బాబు ష్యూరిటీ–భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారన్నారు. అయితే అందులో బీసీ, ఎస్సీ, మైనారిటీలు, కాపులను కలుపుకోకుండా చంద్రబాబు దృష్టిలో పడేందుకు మాత్రమే కార్యక్రమాలను జరిపి, పార్టీని ఉద్ధరించినట్టు సోషల్ మీడియాలో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ముఖ్యంగా టీడీపీ మండల అధ్యక్షుడు లంకా సత్యనారాయణ (సత్తిపండు) తన సామాజిక వర్గం వారిని మాత్రమే పోత్సహిస్తూ, వారిని వెనకేసుకొస్తూ పార్టీని నాశనం చేస్తున్నారన్నారు. అంతేకాకుండా గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాల గెలుపునకు అన్నివిధాల సహకరించిన వారిని అందలమెక్కిస్తున్నారని ధ్వజమెత్తారు. వీటన్నిటిని అధిష్ఠానం దృష్టిలో పెట్టుకుని అందరికీ ఆమోదయోగ్యమైన ఎమ్మెల్యే అభ్యర్థిని ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రేవూరి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు కొరపాటి వెంకన్న, తాడేపల్లి సుబ్బారావు, కాపు నాయకులు గువ్వల మావుళ్లు, గువ్వల చంద్రం, వీరిశెట్టి రామారావు ఉన్నారు.



ద్వారకాతిరుమలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రత్నాజీ

భగ్గుమంటున్న బాణసంచా ధరలు

జంగారెడ్డిగూడెం: దీపావళి బాణసంచా ధరలు భగ్గుమంటున్నాయి. గత ఏడాదికన్నా సుమారు 10 నుంచి 20 శాతం ధరలు పెరిగాయి. దీపావళి పండుగ అంటేనే దీపాలతో పాటు టపాసుల మోతతో సందడిగా ఉంటుంది. అయితే సామాన్యులకు బాణసంచా ధరలు అందుబాటులో లేకుండాపోయాయి. శివకాశీలో బాణసంచా తయారీ కర్మాగారాలు తయారీ సమయాలను కుదించడం, బాణసంచా తయారీకి వినియోగించే రసాయనాల ధరలు పెరగడంతో బాణసంచాల ధరలు విపరీతంగా పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. అంతేగాక రవాణా ఛార్జీలు పెరగడం, జీఎస్టీ చెల్లింపులతో ధరలు మరింత పెరిగాయని పేర్కొంటున్నారు. దీంతో ఈ ఏడాది వ్యాపారాలు అంతంతమాత్రంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక జంగారెడ్డిగూడెంలో ఏటా స్థానిక శ్రీనివాసపురం రోడ్డులోని రాములమ్మ చెలకలో బాణ సంచా దుకాణాలు నిర్వహించేవారు. అయితే ఆ ప్రాంతంలో షాపింగ్ మాల్, చుట్టూ అపార్ట్‌మెంట్‌లు రావడంతో అక్కడ దుకాణాలు ప్రమాదకరమని ప్రజలు వినతులు అందజేశారు. ఈ నేపథ్యంలో ప్రజల అభ్యర్థన మేరకు అధికారులు బాణసంచా దుకాణాలను అశ్వారావుపేట రోడ్డులోని పప్పులకొండయ్య మిల్లు సమీపానికి మార్చారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రేట్లు 20శాతం వరకు పెరగడంతో ప్రజలు కొనుగోలు చేయడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఆయా సైజులు, పరిమాణాన్ని బట్టి ధరలు ఇలా ఉన్నాయి. చిన్నపిల్లలు ఇష్టపడే కాకర పువ్వొత్తులు రూ. 10 నుంచి రూ.50 వరకు విక్రయిస్తుండగా, తాటాకు టపాకాయలు కట్ట రూ.40, మతాబులు కేజీ రూ.150, కుండబుడ్డి ఒకటి రూ.30 పలుకుతున్నాయి. చిచ్చుబుడ్లు బాక్సు సైజును బట్టి రూ.50, నుంచి రూ.150కు లభిస్తుండగా, తాళ్లు రూ.30 నుంచి రూ.100కు, భూ చక్రాలు రూ.60 నుంచి రూ.150 వరకు, విష్ణు చక్రాలు రూ.65, రూ.100, రూ.150 గా ధరలు ఉన్నాయి. దీంతో సామాన్య మధ్యతరగతి కుటుంబం ఓ మోస్తరుగా బాణసంచా కొనుగోలు చేయాలంటే కనీసం రూ. 2వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది.



జంగారెడ్డిగూడెంలో ఏర్పాటుచేసిన బాణసంచా దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న మందుగుండు సామగ్రి



ఆకివీడు : సీఎం హైస్కూల్ ఆవరణలో మందుగుండు విక్రయ దుకాణాలు



పెనుగొండ : పెనుగొండలో బాణసంచా దుకాణాల వద్ద సందడి



ఏలూరు టౌన్ : ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలు

వెలుగుల పండగ

దీపావళి పండుగను పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల బాణసంచా దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. ఆదివారం పండుగ జరగనున్న నేపథ్యంలో ఈ ఒక్కరోజులోనే రూ.కోట్ల వ్యాపారం జరగనుంది. ఇప్పటికే ఆయా దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడుతూ సందడిగా మారాయి. అయితే దుకాణాల వద్ద ఎటువంటి ప్రమాదాలూ జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఏర్పాట్లు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్